VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

703060

సంపుటి 19 సంచిక 145] విజయవాడ 13—8—1969 బుధవారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	రు. 58–00
6 నెలలకు	22–00	29–00
3 నెలలకు	11–25	14–50
నెలకు	3–75	5–00

రాజస్థాన్ అసెంబ్లీనుంచి ఎస్.ఎస్.పి,బి.కె.డి. సభ్యులవాకౌట్

జైపూర్, ఆగస్టు 12

మాజీ ఎం. ఎల్. ఎ. శ్రీ మురళీధర్ వ్యాస్ రచితులపై బికనీర్‌లో పోలీసులు జరిపిన అత్యాచారంపై ఒక ప్రకటన చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందినందున నిరసిస్తూ రాజస్థాన్ శాసనసభ నుంచి ఎస్. ఎస్. పి. బి. కె. డి. సభ్యులు నేడు వాకౌట్ చేశారు.

జనసంఘ్, స్వతంత్ర పార్టీలతో నిజలింగప్ప గూడుపుఠాణి

జగ్‌జీవన్‌రామ్, ఫక్రుద్దీన్ అహ్మద్‌ల తీవ్ర అభ్యంతరం

విష పరిణామాలు రాగలవని హెచ్చరిక: రాష్ట్రపతి ఎన్నికలో కొత్త మలుపు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

అంగీకృత కాంగ్రెస్ సిద్ధాంతాన్ని, విధానాలను, ప్రత్యేకంగా బ్యాంకుల జాతీయకరణను పూర్తిగా వ్యతిరేకించే జనసంఘం-స్వతంత్ర పార్టీల నాయకులతో 'రాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ నీలం సంజీవరెడ్డిని బలపరచవలసిందంటూ' ఏ ప్రాతిపదికమీద చర్చలు జరిపారో వివరించవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు శ్రీ జగ్‌జీవన్‌రామ్, శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఒక లేఖవ్రాస్తూ సంజాయిషీ అడగడంతో రాష్ట్రపతి ఎన్నికల సంరంభం నేడు కొత్త మలుపు తిరిగింది.

ఒక పార్లమెంటు సభ్యుని చేత వారి లేఖ పంపించారు. అంతకుముందు శ్రీ నిజలింగప్పతో ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ చర్చలు జరిపారు. శ్రీ నిజలింగప్ప బెంగుళూరు ప్రయాణాన్ని ఆగస్టు 15కు వాయిదా వేసుకున్నారు.

తమ స్వంత అభ్యర్థులను నిలబెట్టిన పార్టీలతో వ్యక్తిగత స్థాయిలో చర్చలు జరుపవలసిన అవసరాన్ని అభిలాషను మెచ్చుకోవడం చాలా కష్టంగా వుందని శ్రీ జగ్‌జీవన్‌రామ్, ఫక్రుద్దీన్ అలీ అహ్మద్‌లు విమర్శించారు.

అంగీకృత కాంగ్రెస్ సిద్ధాంతాన్ని, విధానాలను ప్రత్యేకంగా జాతీయకరణను పూర్తిగా వ్యతిరేకిస్తున్న జన సంఘం స్వతంత్ర పార్టీలతో, పైగా సుప్రీం కోర్టులో జాతీయకరణ చెల్లనేరదని సవాల్ చేసిన పార్టీలతో మీ విధంగా చర్చలు జరిపారని వారు ప్రశ్నించారు.

తమ లేఖకు వెంటనే జవాబు చెప్పాలని విజ్ఞప్తి చేస్తూ వారు ఇంకా ఈ విధంగా తెలిపారు:

"మొత్తంపరిస్థితిని, మీతో మీరు జరిపిన చర్చల ప్రాతిపదికను శ్రీ సంజీవరెడ్డిని బలపరచగలమని అని (జనసంఘం, స్వతంత్ర పార్టీ) సంసిద్ధతను తెలియజేయడాన్ని గురించి సంతృప్తికరమైన సంజాయిషీ చెప్పనట్లయితే రాష్ట్రపతి ఎన్నికలమీద దాని పరిణామాలు తీవ్రంగా వుండగలవని మేము భయపడుతున్నాము."

"మీ స్వంత చొరవ మీద ప్రారంభించిన ఈ చర్చలు పార్లమెంటరీ పార్టీలో తీవ్ర గందరగోళాన్ని సృష్టించాయి. పరిణామం నీరసమైన అన్ని రకాల వదంతులు ప్రారంభమయినాయి. పరిస్థితి విషమించింది. మీరు కలవనున్న జనసంఘం, స్వతంత్ర పార్టీలు ప్రధాని ఇందిరాగాంధిని తొలగించాలని డిమాండ్ చేసినసంగతి మర్చిపోకూడాలం"

డి. యమ్. కె. సభ్యులకు పార్టీ ఆదేశం

మద్రాసు, ఆగస్టు 12

డి.యం.కె. పార్లమెంటు, శాసనసభ్యులు మొదటి ఓటు శ్రీ గిరికివేసి, రెండో ఓటు ఎవరికి వేయాలనది డి. యమ్. కె. అధిష్ఠాన వర్గం తమపార్టీసభ్యులకు ఆదేశం యివ్వలేదు.

స్వతంత్ర, జనసంఘాలు గనుక తమ రెండో ఓటును శ్రీ గిరికి యిచ్చేట్లయితే అప్పుడు రెండో ఓటును దేశముఖ్‌కు యిచ్చే విషయం ఆలోచించుకొనని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి తెలిపారు.

సుప్రీం కోర్టుముందు చెన్నారెడ్డి ప్రభృతులను హాజరుపర్చాలని తాఖీదు

న్యూఢిల్లీ, ఆగస్టు 12

డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్, మరో 22 మంది తెలంగాణా డిటెన్యూలను సుప్రీంకోర్టు ముందు ఆగస్టు 25 వ తేదీన హాజరుపరచవలసి వున్నది.

సుప్రీంకోర్టు ముందు తాము వ్యక్తులుగా హాజరవుతామని—శ్రీ చెన్నారెడ్డి తదితరులు చేసిన అభ్యర్థనను కోర్టులో విన్న ప్రస్తావించటం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అప్పీల్‌పై ఆగస్టు 25 వ తేదీన విచారణ ప్రారంభం కానున్నందువలన కోర్టు ముందు హాజరవదలచిన డిటెన్యూలను హాజరుపరచవలసిందిగా సుప్రీంకోర్టు ఆదేశించింది.

హెబియస్ కార్పస్ పిటీషన్లపై విచారణ సందర్భంగా డిటెన్యూలను కోర్టు ముందు హాజరుపరచవలసిందిగా ఆదేశించిన హైకోర్టు ఉత్తర్వును సవాల్ చేస్తూ రాష్ట్రప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ పెట్టుకున్నది.

24 మంది డిటెన్యూల అప్పీళ్లను అనుమతిస్తూ హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీం కోర్టు తాత్కాలిక 'స్టే'ని యిచ్చింది. డిటెన్యూలు కోర్టుముందు హాజరవకుండా వుండేందుకు వారు అంగీకరిస్తే హైకోర్టు విచారణ ప్రారంభించవచ్చని సుప్రీం కోర్టు ఆదేశించింది.

మేయర్‌పై ముగ్గురు కార్పొరేటర్ల విమర్శ

హైదరాబాద్, ఆగస్టు 12

హైదరాబాద్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి కుముద్ నాయక్ నిన్న కొన్ని కమిటీలను జరిపిన ఎన్నికల పద్ధతి పాటించకుండాను, చట్ట విరుద్ధంగానూ, రాజ్యాంగ విరుద్ధంగాను వున్నదని ముగ్గురు మున్సిపల్ కార్పొరేటర్లు శ్రీ యుతులు దేవేంద్రపురి గోస్వామి, కాదా నిజాముద్దీన్, నజీరుద్దీన్ అహమ్మద్‌లు ఒక సంయుక్త ప్రకటనలో తీవ్రంగాఖండించారు.

ప్రత్యేక తెలంగాణాతో విద్యార్థుల అధమాయిత్యం

విద్యార్థి ఫెడరేషన్ నాయకునిపై దాడి

హైదరాబాద్, ఆగస్టు 12

ప్రత్యేక తెలంగాణా విద్యార్థులు నల్గొండ జిల్లాలో విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తలపై దాడిచేసి కొడుతున్నారు.

రామన్నపేటతాలూకా కలేపల్లి గ్రామంలో ఆగస్టు 9 వ తేదీన దాదాపు 50 మంది ప్రత్యేక తెలంగాణా విద్యార్థులు విద్యార్థి ఫెడరేషన్ నాయకుడు శ్రీ రామిరెడ్డిని కొట్టారు.

ఆదేవిధంగా ఆగస్టు 10వతేదీన ప్రైవేట్ బస్సులో ప్రయాణంచేస్తున్నకమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలపై కోనుపల్లి లో వేర్పాటువాదుల గుండాలు, స్థానిక భూస్వాముల సహాయంతో దాడిచేశారు.

కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలపై వేర్పాటు వాదులగుండాల దాడులను నల్గొండ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ధర్మభిక్షం ఖండించారు. అటువంటి శక్తులను సరియైన సహకారం చెప్పవలసి వస్తుందని అయన హెచ్చరించారు.

ప్రధానికి అరుణ్ అరోరా విజ్ఞప్తి

గిరికి ఓటు వేయనివ్వవలసిందిగా

కాన్పూర్, ఆగస్టు 12

తన అంతరాత్మ ఆదేశం ప్రకారం పని చేస్తూ రాష్ట్రపతి ఎన్నికలో శ్రీ వి. వి. గిరికి ఓటు వేయడానికి అనుమతి యివ్వవలసిందిగా నిజ్ఞప్తిచేస్తూ కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు శ్రీ అర్జున్ అరోరా నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి ఒకలేఖ వ్రాశారు.

ఎన్నికలలో ఓటింగ్ విషయమై పార్టీ ఏవిధమైన ఆదేశం ఇవ్వకూడదని శ్రీ అరోరా సూచించారు.

కాంగ్రెసు వాదులు, తదితరులు యిష్టపూర్వకంగా బలపర్చడంవల్ల కాక పార్లమెంటరీ తరపు ప్రమాణస్వీకారంలో పార్టీ విప్‌లకు గల అధికారాల ఫలితంగా కాంగ్రెసు అభ్యర్థి ఎన్నికైతే దాదాపు అస్వస్థతమైన పరిణామాల ప్రతికూలపరిణామం కొన్నితుందని శ్రీ అరోరా ఢిల్లీలో స్పష్టంచేశారు.

మూగజీవాలను కొరడాలతో అదిలించి

[మిగతా 2 వ పేజీలో]

'నీ వేతప్ప ఇతః పరం బెరుగ...'

నిజలింగప్ప ఎన్. జి. రంగాతో సంభాషణలు జరిపారు — వార్త

"మీకు సాయపడటానికి మాకు సాయం చేయండి"

By Agreement With Sankar's weekly

విజయవాడ బహిరంగసభలో శ్రీ చంద్ర రాజేశ్వరరావు ప్రసంగిస్తున్న దృశ్యం

జూదగృహంగా మారుతున్న నాంపల్లి రైల్వేస్టేషన్ ప్రాంతం

హైదరాబాద్, ఆగస్టు 12

నాంపల్లి రైల్వేస్టేషన్ ప్రాంతమంతా రోజురోజుకూ జూదగృహంగా మారిపోతోంది.

పోలీసులకళ్ళముందు అన్నిరకాలజూదపు ఆటలు యదేచ్ఛగా సాగుతున్నాయి.

చట్ట ప్రకారం ఏ విధమైన జూదపు ఆట అయినా నిషిద్ధమే?

హైదరాబాద్ పోలీసులకు జూదగృహాలు నుంచి తమ 'హామూన్సు, మామూలుగారోజు' అందుతున్నందువల్ల తమకేమీ పట్టనట్టుగా వూరుకుంటున్నారు.

రు. 167 కోట్ల ఆదాయం పన్ను బకాయిలు: రాజ్యసభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 12

రు. 5 లక్షలు అంతకన్నా ఎక్కువ ఆదాయం పన్ను చెల్లించవలసినవారు 1100 మంది వున్నారు. వీరు చెల్లించవలసిన మొత్తం రు. 167 కోట్లు వుంటుంది. ఒకకోటి రూపాయలకన్నా ఎక్కువ ఆదాయపుపన్ను చెల్లించవలసినవారు 17 మంది వున్నారు.

ఆదాయపు పన్ను బకాయిల సమస్యను పరిశీలించేందుకు ఒక ప్రత్యేక కమిటీని వేయాలనీ, బకాయిలను రాబట్టేందుకు "నిర్దిష్ట చర్యలను ఈ కమిటీ సూచనలను యివ్వాలి"నని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్ గుప్తా తీరుమాండీ చేశారు.

పన్నుల ఎగవేతను అరికట్టేందుకు ప్రస్తుతం పార్లమెంటుముందు వున్న పన్నుల చట్టం (సవరణ) బిల్లుపల్లి సాధ్యమవుతుందని ప్రభుత్వం చట్ట సంబంధమైన చర్యలను తీసుకుంటున్నామని ఆర్థికశాఖస్టేట్‌మంత్రి శ్రీవి. సి. శుక్లా చెప్పారు.

సభను సమర్పించిన పట్టికలో ఏ ఒక్క పట్టణాన్నీ పేరు కనబడటంలేదు. ఎవరు పేరుమీద ఆదాయపు పన్నుల బకాయిలు ఏమీ లేవా అని శ్రీ లోకనాథమిశ్రా ప్రశ్నించారు.

సామాన్యునిపై అదనపుపన్నుల భారాన్ని విధిస్తూ యింత పెద్ద మొత్తాలలో ఆదాయపు పన్నుల బకాయిలను ఎందుకు పేరుకోనిచ్చారని శ్రీ భూపేష్ విమర్శించారు. పన్నుల బకాయి పడిన వారి లిస్టులలోగల శ్రీ హరిదాసు ముంద్రా తదితర వాణిజ్య ప్రముఖుల పేర్లను అయన చదివి వినిపించారు.

ప్రజాపద్దులకమిటీ భాగస్వామ్యంలో వున్న కళింగ ఎయిర్‌లైన్సు, కళింగ ఇండస్ట్రీస్, కళింగ కన్స్ట్రక్షన్స్ కంపెనీ, కళింగ ట్యూబ్స్ పన్నుల బకాయిలు రు. 6 లక్షల నుండి రు. 16 లక్షలవరకూ వున్నాయనీ, ప్రస్తుతం పత్రికలలోనున్న లిస్టులో రు 5 లక్షలు అంతకు పైగా పన్ను బకాయిపున్న వారి పేర్లే వున్నాయని అందువల్ల అందులో శ్రీ పట్నాయక్ పేరు చేర్చలేదని శ్రీ నేతి చెప్పారు.

శ్రీయుతులు ముంద్రా, ధర్మతేజా, కాశీరామ్ అగర్వాల్‌లు పెద్దమొత్తాలు బకాయి పడ్డారనీ మంత్రి చెప్పారు.

పన్నుల వసూళ్ళను త్వరగా జరిపేందుకు రాష్ట్రప్రభుత్వాలనుండి బాధ్యతను కేంద్రం తీసుకున్నదనీ, వసూళ్ళను 70 రేంజీలలో అమలుపెట్టామనీ మిగతా రేంజీలు కూడా కొత్త పథకంక్రిందికి తేబడుతాయని మంత్రి అన్నారు.

రు. 5 లక్షలకు పైగా బకాయిపడినవారి నుండి పన్ను వసూలుచేసే బాధ్యతలను ఇన్‌కమ్‌టాక్సు కమిషనర్లకు యిచ్చామని అయన అన్నారు.

బనారస్ యూనివర్సిటీ చట్టం మార్పుకై రాజ్యసభలోబిల్లు

న్యూఢిల్లీ ఆగస్టు 12

గజేంద్రగాడ్కర్ కమిటీ సిఫార్సుల ప్రకారం బనారస్ హిందు యూనివర్సిటీ చట్టాన్ని మార్చేందుకు నేడు రాజ్యసభలో విద్యాశాఖమంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు

[మిగతా 2 వ పేజీలో]

నిజలింగప్ప ఆత్మసమర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 12

ప్రతిపక్ష పార్టీలు అనేకమార్లు ప్రభుత్వంపై అవిశ్వాసం ప్రకటించినా ప్రభుత్వం అనేక విషయాలపై ప్రతిపక్ష పార్టీలతో చర్చలు జరిపిందనీ, కాబట్టి జనసంఘం, స్వతంత్ర పార్టీలతో తాను జరిపిన చర్చలను "వ్యక్తిగత" చర్చలు అని ఎలా అనగలరని కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు శ్రీ జగ్‌జీవన్‌రామ్, ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్‌లకు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నేడు ఒక లేఖ వ్రాస్తూ తన చర్యను సమర్థించుకొన్నారు.

రాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీ సంజీవరెడ్డిని గెలిపించవలసిందిగా కోరుతూ జనసంఘ్ స్వతంత్ర పార్టీలతో ఎందుకు చర్చలు జరిపారని జగ్‌జీవన్‌రామ్ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్‌లు వ్రాసిన లేఖకు అయన ఈ రోజు తిరుగు జవాబు వ్రాశారు.

ప్రతిపక్ష నాయకులతో తాను జరిపిన చర్చలపై ఆధారంలేని గందరగోళం వ్యాపింప చేయడానికి అనుమతించకుండా రాష్ట్రపతిఎన్నికలో శ్రీసంజీవరెడ్డి విజయానికి అందరికష్టులు ఉపయోగించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి ఇందిరాగాంధి అనుచరులైన

(మిగతా 2వ పేజీలో

ప్రధానికి నిజలింగప్ప విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 12

ఇందిరాగాంధీ ప్రభుత్వాన్ని కూలదోయడానికి కుట్ర జరుగుతున్నదన్న పుకార్లకు ఆధారాలు లేవని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నేటి మధ్యాహ్నం లేఖ వ్రాశారు.

పై విధంగా వచ్చిన వార్తలు ఆధారరహితమని ఆయన పేర్కొన్నారు.

ఇటీవల తాను స్వతంత్ర జనసంఘ్ నాయకులతో జరిపిన చర్చలలో కాంగ్రెసు మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్న విషయం యేమీలేదని అలావచ్చిన వార్తలు యదార్థంకాదని శ్రీనిజలింగప్ప పేర్కొన్నారు.

శ్రీ సంజీవరెడ్డికి విజయము చేకూర్చవలసి కోరుతూ ప్రధాని ఒక ఆదేశం ఇవ్వాలని శ్రీ నిజలింగప్ప ఒక లేఖలో పేర్కొన్నారు.

ఏమైన చేదాభిప్రాయాలుంటే వాటిని విమర్శించి పరిష్కరించవచ్చునన్నారు. ప్రధానితో చర్చలు జరపడానికి తాను సిద్ధంగావున్నానన్నారు.

72 వరకు ప్రధానిగా శ్రీమతి గాంధి

1972 వరకు ప్రధానిగా శ్రీమతి ఇందిరాగాంధీ పదవిలో వుండగలరనే విషయంలో సందేహం లేదని శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు.

ఈ విషయాన్ని తొలుత ప్రధానికి తెలియజేశానని శ్రీ నిజలింగప్ప ఎలిగా ఎలేకర్లకు తెలియజేశారు.

72 తరువాత కూడా శ్రీమతి గాంధి ప్రధానిగా వుండగలరా అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ కాంగ్రెసు పార్టీకి వచ్చే పెద్ద విడిపై తాధారపడి వుంటుందన్నారు.

కేంద్రోద్యోగులచే సగసాధింపు చర్యల వ్యతిరేక దినం

ఈ నెల 19 వ తేదీన

హైదరాబాద్, ఆగస్టు 12

ఆంధ్ర ప్రదేశ్‌లో కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఈ నెల 19వ తేదీన వసాధింపు చర్యల వ్యతిరేక దినాన్ని పాటిస్తారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య కన్వీనర్ శ్రీ దామోదర్ ఈ విషయాన్ని తెలియజేశారు.

వసాధింపు చర్యల వ్యతిరేక దినోత్సవాన్ని విజయవంతం చేయవలసిందిగా అన్ని సంస్థలకు శ్రీ దామోదర విజ్ఞప్తి చేశారు.

19 వ తేదీన వసాధింపు చర్యల వ్యతిరేకదినాన్ని పాటించవలసిందిగా ప్రభుత్వోద్యోగుల కేంద్ర కార్యాలయం నుంచి వచ్చిన పిలుపు ననుసరించి రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వోద్యోగులు పై విధంగా నిర్ణయించారు.

ఈ క్రింది డిమాండ్లు చేయనున్నారు:

గుర్తింపు ఉపసంహరించిన యూనియన్ గుర్తింపును వెంటనే పునరుద్ధరించాలి, 1968 సెప్టెంబర్ 19 వ తేదీన సమ్మెలో పాల్గొన్న పార్టీపై వగసాధింపు చర్యలను పూర్తిగా రద్దు చేయాలి, కేంద్ర పారిశ్రామిక వివాదాల చట్టం, రైల్వే (సవరణ) చట్టం మొదలైనవి వెంటనే ఉపసంహరించాలి.

ప్రభుత్వోద్యోగు లందరికీ పూర్తి స్థాయి యూనియన్, ప్రజాస్వామ్య హక్కులిస్తూ కల్పించాలి.



ఆదాయవ్యత్యాసం తగ్గించుకై చర్యలు

రాజ్యసభలో శ్రీమతి గాంధి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 12

పేద, మధ్య తరగతి వారి మధ్య ఆదాయపు వ్యత్యాసాలను తగ్గించేందుకు ఆర్థిక, యింకా యితర విధానాలను నిరంతరం సమీక్షించటం జరుగుతున్నదని నేడు రాజ్యసభలో ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి తెలియచేశారు.

ప్రసంగంలో అన్నిటికన్న భారతదేశంలో పన్నుల విధింపు చాలా తక్కువగా వున్నదని కొంత పరిమితి తరవాత ఆదాయంపై విషేధం విధించటం సాధ్యమా అనే విషయం చెప్పటం కష్టమని శ్రీమతి గాంధి తెలియచేశారు. అభివృద్ధిక్రమంలో వ్యత్యాసాలు ఏర్పడ్డాయని శ్రీ శ్రీదత్ సాంత్, శ్రీ భూపేష్ గుప్తా ప్రశ్నకు సమాధానమిస్తూ అమె అన్నారు. కొన్ని వ్యత్యాసాలు సమసిపోయాయని, మరికొన్ని పెరిగాయని అన్నారు.

వ్యత్యాసాలను తొలగించేందుకు, దేశం త్వరితంగా అభివృద్ధి చెందేందుకు దగ్గర మార్గాలు ఏవీలేవని అన్నారు. వ్యత్యాసాలు తొలగించేందుకు అనేకచర్యలు తీసుకోవలసి వున్నదనీ, అవి తీసుకొనటం జరుగుతుందని శ్రీమతి గాంధి పేర్కొన్నారు.

ధనిక, పేద వర్గాలమధ్య వున్నవ్యత్యాసాలను తగ్గించడమే ప్రణాళిక, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యమని శ్రీ బంకా బిహారీదాసుకు శ్రీమతి గాంధి తెలియచేశారు.

వ్యత్యాసాలను తగ్గించేందుకు ప్రభుత్వం

(మిగతా 2 వ పేజీలో)

రేపో మాపో ప్రధానమంత్రి

అనుయాయుల తుదినిర్ణయం

బలాబలాలపై తుదిసారిగా అంచనాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

సంజీవరెడ్డికి ఓటు చేయాలన్న పార్టీ ఆదేశాన్ని ధిక్కరించి, ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ వి. వి. గిరికి ఓటువేసే విషయమై తుది నిర్ణయం చేసుకోవటానికి ముందు ప్రధానిని ఐదుగురు కాంగ్రెస్ నాయకులు ఉదయం ఏడింటి బలాబలాలను తుదిసారిగా అంచనా వేసుకుంటున్నారని రేపోమాపో, తుదినిర్ణయం జరిగి పోతుందని 'హిందూ' పత్రిక ఢిల్లీ ప్రత్యేక విలేకరి ఈ రోజు వ్రాశారు.

సంజీవరెడ్డి అభ్యర్థిత్వానికి వ్యతిరేకంగా ఓటు యివ్వబోతే పెట్టిన్నన బలాన్ని సమీకరించుకున్నారు తమ నిర్ణయం మూలంగా సంజీవరెడ్డి ఓటమి తథ్యమని అందరలో తేలితే ప్రధాని ఆమోదం వున్నా లేకపోయినా పార్టీ ఆదేశాన్ని ధిక్కరించటానికి వీరు సన్నద్ధం అవుతున్నారు.

కాంగ్రెస్ ఓట్లు చీలే అవకాశం స్పష్టంగా కని స్తున్నదున్నట్టే ప్రతి పక్షాలు తమ వ్యూహంలో తగు మార్పులు చేసుకుంటున్నాయి.

కాంగ్రెసులోని వామపక్షసభ్యులు తిరుగుబాటు మూలంగా సిండికేట్ అభ్యర్థి సంజీవ రెడ్డి ఓడిపోతాడని భావించే అవకాశాన్నిబట్టి తమ మొదటి ఓట్లనే సంజీవరెడ్డికి వేయాలని ఆలోచన స్వతంత్ర, జనసంఘ వర్గాలలో ప్రారంభం అయింది శ్రీ చింతామణి దేశముఖ్‌ను ఈ పార్టీలే ప్రధానంగా పోటీ పెట్టాయి.

రాష్ట్రపతి ఎన్నిక దగ్గరపడుతున్న కొద్దీ వామపక్ష శిబిరంలో వుత్సాహం అధికం అవుతున్నది; దానికితగ్గట్టు శ్రీ గిరికి అనుకూలంగా కొత్తశక్తులు సమీకృతమవుతున్నాయి.

సిద్ధాంత ప్రాతిపదికపై కాంగ్రెసులో ప్రారంభమయిన గండిని ఉపయోగించుకొని, సంజీవరెడ్డిని పీటీ తినిపించటం ద్వారా దేశంలో సోషలిజానికి పునాదివేయాలని వామపక్ష శక్తులు సర్వశక్తులు వినియోగించవలసి చేస్తున్నాయి.

ఈ పూర్వ రంగంలో పార్టీ విధేయత, క్రమశిక్షణా అనేవి అగే సూచనలు కన్పించటం లేదు. సిద్ధాంతపరంగా రాజకీయ విభజన జరుగుతున్నది.

ఇలా వుండగా రాష్ట్రపతి ఎన్నికల్లో స్వేచ్ఛగా ఓటు చేసుకునే అవకాశం కల్గించాలని కోరుతూ ప్రధాని అనుయాయులు పార్లమెంటరీ పార్టీలో సంతకాల సేకరణ ప్రారంభించారు. దానికి వ్యతిరేకంగా సిండికేట్ వర్గం సంతకాలు మొదలుపెట్టించింది.

అయితే పార్టీలో రాజకీయ విభజనపూర్తిగా జరిగి, పరిస్థితులు పరిపక్వం గాక ముందు కాంగ్రెస్ చీలితే దీనివల్ల నష్టం రాగలదని ఉభయ వర్గాలు భయపడుతున్నాయి.

సంజీవరెడ్డి ఓడిపోయిన పక్షంలో సిండికేట్ అనుయాయులయిన 30 లేక 40 మంది పార్లమెంటు సభ్యులు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకి రాజీనామా యిచ్చి, ఇందిరా గాంధీమీద అవిశ్వాస తీర్మానం తెచ్చే అవకాశం వుంది

అటువంటప్పుడు ప్రధానిపక్షపార్టీలో కలసి మిశ్రమ ప్రభుత్వ ఏర్పాటు చేయాలా లేదా పార్లమెంటును రద్దుచేయించి ఎన్నికలయినా జరిపించాలి?

ఒకవేళ రాష్ట్రపతి ఎన్నిక వలితం తప్పిస్తుంగానున్నా, ఇందిరాగాంధి కాంగ్రెసును చీలిపోతుందో, పోటీ కాంగ్రెసును ఏర్పాటుచేసి, సిండికేట్‌ను ఎన్నికల్లో సవాలు చేసే అవకాశం లేకపోలేదని సిండికేట్ అనుయాయులు భయపడుతున్నారు.

ఇదే జరిగితే 'జోడెద్దులు కాడి' సిండికేట్‌కు దిగితిన, ప్రకాసమీకరణ ద్వారా సిండికేట్‌ను ప్రతిఘటించే శక్తి ఇందిరా గాంధికి వున్నది.

అందువల్ల రాగల ఈ పరిణామాలగురించి ఎవరికుండే భయం వారికి వుంది. సంజీవ రెడ్డిని హృదయపూర్వకంగా ఇంకర్న దాకి ఇందిరాగాంధి తిరస్కరించుకున్నా సంజీవరెడ్డిని పోటీంచటానికి దీనిని సూచనగా తీసుకోవలదని తన అనుచరులకు ప్రధాని సలహా యిస్తున్నారు.

సంజీవరెడ్డిని ఇబ్బందులపాలిచేయగల కొంత మంది కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఆఫీసు బేరర్లు ఈ రోజు ఇందిరా గాంధీని కోరినప్పుడు తనని పక్షగొట్టే ప్రయత్నాలను సిండికేట్ మానలేదని" అమె చెప్పారు.

ఇప్పటివున్న అంతరాల ప్రకారం కాంగ్రెసు ఓట్లు20శాతంచీలితేగాని సంజీవరెడ్డి ఓడిపోవటం జరుగదు. 60 మంది కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు గిరికి ఓటువేస్తే మొదటి లెక్కింపులో సంజీవరెడ్డి గెల్వడు. 100 మంది కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు గనుక సంజీవరెడ్డికి ఓటు చేసుకుంటారోతే మొదటి లెక్కింపులోనే ఆయనఓటమిభయం, రాష్ట్రాలలో శాసనసభ్యులు పెద్దగా పార్టీలు మారే అవకాశం లేదనే ప్రాతిపదికపై ఈ అంచనా వేయబడింది.

శ్రీ వి. వి. గిరి న్యూఢిల్లీ రాక

భోపాల్ పర్యటనానంతరం

న్యూఢిల్లీ, ఆగస్టు-12

భోపాల్‌లో ఒక రోజు పర్యటించి వివిధ రాజకీయ పార్టీల శాసనసభ్యులను కలుసుకొని శ్రీ వి. వి. గిరి నేడు రాజధాని చేరుకున్నారు.

దండీపుర్ వెళ్ళి వివిధ పక్షాల శాసనసభ్యులను కలుసు కొంటారు.

చెరుకుధరను రు. 100లు చెల్లించని పక్షంలో ఆందోళన

విజయవాడ, ఆగస్టు 12

1968-69 సంవత్సరంలో చెరకు ధరను 1 కి. రు. 100లు చెల్లించాలనే ఒప్పందాన్ని చక్కెర ఫ్యాక్టరీలు ఉల్లంఘించరాదని నిరసనతీర్మానం చేస్తూ కిష్టయ్యపాడి ఎండదాలమిల్లు వర్కర్సు యూనియన్ కిష్టయ్యపాడి చక్కెరమిల్లు ఉత్పత్తి దార్ల అసోసియేషన్ ప్రతినిధివర్గం గత శనివారంనాడు ఒక మెమోరాండాన్ని సమర్పించింది.

చెరకు ధర టన్నుకు 1 కి. యు. 100 లు చెల్లించాలని డిమాండ్ చేస్తూ, ఒప్పందాన్ని అమలు జరపడంలో మేనేజ్‌మెంటు వైఫల్యం చెందితే నందవారి పరిశ్రమను దోపిడీ చేయవలసిందిగా ఆందోళన సాగిస్తామని ఆ మెమోరాండంలో హెచ్చరించారు.

నాగార్జున చెరకు ఉత్పత్తి దార్ల అసోసియేషన్ పక్షాన నాగార్జున ప్యాక్టరీ జనరల్ మేనేజరుకు కూడా పైమాదిరి మెమోరాండాన్ని సమర్పించారు.

రాజస్థాన్ జౌళి కార్మికసమ్మె విరమణ

జైపూర్, ఆగస్టు 11

త్రైపాక్షిక సమావేశంలో అంగీకారం కుదిరిన దృష్ట్యా నేటి నుండి జౌళి కార్మిక సమ్మె విరమించబడుతుందని రాజస్థాన్ జౌళి కార్మిక సమ్మెకృతా కమిటీ కన్వీనర్ శ్రీ ప్రేమ్ కిషన్‌శర్మ ప్రకటించారు.

119 వేల గ్రామాల్లో మంచినీటి కొరత

రాజ్యసభలో ఆరోగ్యమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 12

దేశంలోని మొత్తం 7,68 వేల గ్రామాల్లోను 1,19 వేల గ్రామాల్లో యింతవరకు ఎటువంటి మంచినీటి వనర్లు లేవని 1964-65 సంవత్సరంలో బ్లాక్ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించిన మంచినీటి వనర్లపై పరిశీలనలో తెలియజేయబడింది.

దేశంలోని మొత్తం పట్టణాలు 2,690 లోను 675 పట్టణాలలో మాత్రమే నీటి సరఫరా సౌకర్యాలు ఏర్పాటు చెయ్యబడినట్లు ఆరోగ్యశాఖామంత్రి శ్రీ కె.కె. షా నేడు రాజ్యసభలో శ్రీయుతులు జె. పి. యాదవ్, మాన్ సింగ్‌వర్మల ప్రశ్నలకు సమాధానంచెప్పారు.

మెట్రో పాలిటన్ నగరాల్లో దత్తు ప్రణాళికలో సుమారు రు. 200 కోట్లు కేటాయించినట్లు, మద్రాసు నగరానికి మంచినీటి సరఫరా నిమిత్తం కేంద్రప్రభుత్వం ఏమి చేస్తుందని ప్రశ్నించగా మంత్రి ఈ విషయం చెప్పారు.

తమిళనాడు ప్రభుత్వం దత్తు ప్రణాళికా కేటాయింపును బాగా వినియోగించుకుంటుందని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

సోవియట్‌లో అమెరికా పత్రికా సంపాదకుల పర్యటన

వాషింగ్టన్, ఆగస్టు 11

ఎనిమిది మంది సభ్యులుగల అమెరికా వార్తా పత్రికల సంపాదకుల బృందం ఆగస్టు 24 నుండి సోవియట్ యూనియన్‌లో 2 వారాల పాటు పర్యటిస్తుంది. ఇందులు సంబంధించిన ఒప్పందం ప్రకారం సోవియట్ సంపాదకులు అమెరికాలో పర్యటిస్తారు.

1968-69 సంవత్సరం అమెరికా - సోవియట్ మార్పిడి పథకం ప్రకారం పర్యటన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. అమెరికా విదేశాంగశాఖ అధికారులు తెలియచేశారు. సోవియట్ శాస్త్రవేత్తల యూనియన్ అతిథులుగా అమెరికా సంపాదకులు, మాస్కో, లెనిన్ గ్రాడ్‌లలోనే కాక సైబీరియా, క్రిమియన్ ప్రాంతాలలో కూడా పర్యటిస్తారు.

రాష్ట్రపతిగా శ్రీ గిరి

శ్రీ చంద్ర రాజేశ్వరరావు ఆశాభావం

హైదరాబాదు, ఆగస్టు 12

శ్రీ వి. వి. గిరి భారత రాష్ట్రపతిగా ఎన్నిక కాగలరనే ఆశాభావాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు ఈనెల 9 వ తేదీ నల్గొండలో జరిగిన బహిరంగ సభలో వెల్లడించారు.

భారత్‌లో రాష్ట్రపతి ఎన్నికల ప్రాముఖ్యతను వివరించారు.

జిల్లాకమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ బి. దర్శభిక్షం సమావేశానికి అధ్యక్షత వహించారు.

జ్యోతిష్కుల జాతీయంపై ప్రధానికి మద్దతు

2000 మంది ప్రదర్శన

న్యూఢిల్లీ, ఆగస్టు 12

14 బడాజ్యోతిష్కులను జాతీయం చేసినందుకు సంతోషం ప్రకటిస్తూ విమిత్రం యిక్కడి సఫ్దర్‌జంగ్ రోడ్డులోని ప్రధాని నివాసభవనం ముందు నేడు 2000 మంది ప్రదర్శనజరిపారు.

ప్రదర్శనలో ఢిల్లీ కాంగ్రెస్ కార్యకర్తలుచిన్నపట్టుగల గ్రామీణప్రాంత ప్రజలు, కాలేజీ విద్యార్థులు, వర్తకులు వున్నారు.

జూట్ మిల్లుల పని తిరిగి ప్రారంభం

కలకత్తా, ఆగస్టు 12

ఎత్తివేత బెంగాల్‌లోని 70 జూట్ మిల్లు లన్నింటిలోని పని నేటి ఉదయం షిఫ్టునుంచి తిరిగి ప్రారంభమైంది.

8 రోజులపాటు జరిగిన జూట్‌మిల్లు కార్మికుల సమ్మెను నిన్న విరమించారు.

జూట్‌మిల్లు కార్మికుల, యజమానుల ప్రతినిధులమధ్య ఒప్పందం కుదిరిన పరిణామం సమ్మె విరమణ జరిగింది.

ఆగస్టు 15 తేదీనుంచి కార్మికులవేతనంలో తాత్కాలికంగా రు. 30 పంతున మానానికి పెంచడానికి వీరు యత్నించుకొన్న ఒప్పందంలో అంగీకరించారు.

వేతనంలో ఈ పెంపుదల వలన జూట్ పరిశ్రమ వేతన బిల్లులో యేడాదికి రు. 9 కోట్లు పెరుగుతుంది

32 సంవత్సరాలు తరువాత జూట్ పరిశ్రమ 8 రోజుల పాటు మూత బడటం యిదే ప్రథమం. ఈ సమ్మె వలన జూట్ పరిశ్రమలో రు. 9 కోట్లు పైగా నష్టం వచ్చింది. రు. 6 కోట్లు విలువగల విదేశ మారక ద్రవ్యాన్ని కోల్పోవటం జరిగింది.

బంజరు భూముల ఆక్రమణపై

నీతిబాహ్యమైన తిమ్మారెడ్డి ప్రకటన

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఖండన

హైదరాబాదు, ఆగస్టు 12

భూస్వాములు చట్ట వ్యతిరేకంగా ఆక్రమించిన ప్రభుత్వ భూములను వ్యవసాయకార్మికులు ఆక్రమించరాదనీ, అటువంటి భూములను వారు ఆక్రమిస్తే, వారిని శిక్షించడం జరుగుతుందనీ బెదిరిస్తూ రెవిన్యూమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి చేసిన ప్రకటన దూషణభూయిష్టమూ, నీతిబాహ్యమూ అని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. యల్లమందారెడ్డి నేడొక పత్రికా ప్రకటనలో స్పష్టం జేశారు.

ఆయన ఇంకా ఇలా తెలిపారు;

పట్టం, సంప్రదాయాల ప్రకారం అత్యంత కఠినంగాని, సాగులు వీరైన ప్రభుత్వ బంజరు భూమి ఆక్రమించి, సాగు చేసేదుకు, పట్టాలు పొందే హక్కు వ్యవసాయ కార్మికులకు కలదుగాని, బడుగు ఎకరాలకు మించిన భూములు పట్టాదారులకు అటువంటి భూములను ఆక్రమించి, పట్టాలు పొందే హక్కు లేదు. వందలాది ఎకరాల భూమి గల భూస్వాములుఅటువంటిప్రభుత్వ బంజరు భూములను ఆక్రమించేందుకు అసలే హక్కు లేదు అట్టి స్థితిలో, ప్రభుత్వ భూములను చాలుఆక్రమించేందుకు అంగీకరించరాదన్నని చెప్పటం జాతీయ వ్యతిరేక, చట్టవిరుద్ధ, నీతి బాహ్యమైనదర్శ మార్గమే కాగలదు.

రెవెన్యూమంత్రి అనుసరించే వ్యవసాయ కార్మిక వ్యతిరేక, భూస్వామ్య అనుకూల విధానాల్ని రాష్ట్రంలోని ప్రతిఒక్క ప్రజాస్వామ్యవాది తప్పక ఖండించుతారు.

రెవెన్యూ మంత్రి తిమ్మారెడ్డి హరిజన వ్యతిరేకి, వ్యవసాయ కార్మిక వ్యతిరేకి అనే విషయం దీర్ఘకాలంగా ఆంధ్ర ప్రజలకు తెలుసు.

భూమిలేని పేదలకు వ్యతిరేకంగాను, భూస్వాములకు అనుకూలంగాను తిమ్మారెడ్డి కొనసాగించే కార్యకలాపాలను స్వస్తి చెప్పవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

భూస్వాముల అక్రమణలోవున్న భూముల నుండి వారిని వెంటనే తొలగించి, ఆభూములను భూములులేని వ్యవసాయ కార్మికులకు, అర్హతగల పేదరైతాంగానికి పంచిపెట్టాలని డిమాండ్ చేస్తున్నాను. భూములేని పేదలు ఆ భూములను ఆక్రమించి, సాగుచేసేందుకు వారికి చట్టబద్ధమైన, నైతిక హక్కువుంది. వారు వాటిని ఆక్రమించి సాగుచేస్తారు.

అటువంటి వ్యక్తులకే ప్రభుత్వం వాటికి పట్టాలు యివ్వాలి.

కేరళ శాసనసభ వాయిదా

తిరువనంతపురం, ఆగస్టు 12

కేరళ శాసనసభ సమావేశం ఆగస్టు 18వ తేదీనరకు వాయిదావడింది. ముందుగా నిర్ణయించిన ప్రకారం రేపు, ఎల్లుండి సమావేశాలు రద్దయిపోయాయి.

ఆదాయ వ్యత్యాసం తగ్గింపుకు చర్యలు

(1వ పేజీ తరువాయి)

ఏమైనావర్య తీసుకుంటుందా అని శ్రీ కృష్ణకాంత్ ప్రశ్నించారు.

ప్రతిపక్ష సభ్యులొకరు "ద్యాంకుల జాతీయకరణ" అని బిగ్గరగా అరిచారు.

ద్యాంకుల జాతీయకరణ ఒక వర్గ మాత్రమేనని, దానివలన సమాజంలో సహాయం పొందకుండాపోయిన కొన్ని వర్గాలకు సహాయం చేసేందుకు ప్రభుత్వం రుణ విధానాన్ని రూపొందించే దుకు అవకాశముందని శ్రీమతి గాంధి అన్నారు.

దేశ ఆర్థిక అభివృద్ధి విధానాన్ని పూర్తిగా ప్రైవేట్ సంస్థలకు వప్పగించాలని ఆర్థిక శాస్త్రవేత్త శ్రీ వి. ఆర్. షేనాయ్ చేసిన సూచన ప్రభుత్వం తిరస్కరించిందని ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. సి. షేథ్ మరో ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు.

వ్యత్యాసాల తొలగింపుకు సమాజమైన పద్ధతి అవలంబించాలన్న ఆ సభ్యుడి సూచనను ప్రధాని సూచించారు.

వ్యత్యాసాల తొలగింపుకు ఏ విధమైన పద్ధతి అవలంబించాలన్న ఆ సభ్యుడి ఏవో ఒక పద్ధతి ద్వారా ఆర్థిక వ్యత్యాసాలు నిర్మూల పథ్యాయనుకోవటం అనాస్తవికం అని శ్రీమతిగాంధి సమాధానమిచ్చారు.

శ్రీ సిన్హా పూచిందిన మార్పుల విషయాన్ని రాష్ట్రపతి ఎన్నికల తరువాత పరిశీలించవచ్చునని శ్రీ మహేష్‌గుప్తా పేర్కొన్నారు.

కార్మికుల, రైతుల ఆదాయాలను వారి జీవన స్థాయిని పెంచాలన్న శ్రీ గుప్తా సూచనను ప్రధాని సూచిస్తూ, దీని కనుగుణంగా కొన్ని దర్శాలు తీసుకోవడం జరిగిందని, ఈ విషయంపై మరం దృష్టిని ఎంతో కాలంనుంచి కేంద్రీకరిస్తున్నామని సమాధానమిచ్చారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ఆశాభావం

ఇండోర్, ఆగస్టు 12

రాష్ట్ర కాంగ్రెసులో వివిధ ముఠాలు రాజకీయాలను కాంగ్రెస్ శాసనసభ్యులందరూ శ్రీ నీలం సంజీవరెడ్డికే ఓట్లు వేయగలరని ఆశిస్తున్నానని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీయస్. సి. శుక్లా నేడిక్కడన్నారు.

శ్రీ శుక్లా పత్రికలవారితో మాట్లాడుతూ ఈ మేరకు అందరికీ ఆదేశం యివ్వబడిందని అన్నారు.

15 రాష్ట్ర ప్రభుత్వాలచే రు. 115 కోట్ల రుణ సేకరణ

బొంబాయి, ఆగస్టు 1[illegible]

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో 15 రాష్ట్రాలు మొత్తం రు. 155 కోట్లు రుణం వసూలు చెయ్యడానికి నిర్ణయించుకున్నాయి.

వసూలయిన రాష్ట్రాలు రు. 110.50 కోట్లు, మరో నాలుగురాష్ట్రాలు రు. 44.50 కోట్లు వర్తమాన సంవత్సరంలో కొత్త రుణాలు వసూలు చేయనున్నట్లు నిన్న ప్రకటించాయి.

అన్ని రాష్ట్రాల రుణాలను తగ్గించి చెల్లించేదుకు 12 సంవత్సరాల గడువు ప్రకటించాయి వడ్డీ సంవత్సరానికి 5.75 శాతం లభిస్తుంది. 1981 సెప్టెంబరు 1 వ తేదీనాటికి డబ్బు తిరిగి చెల్లింపబడుతుంది.

అన్ని రాష్ట్రాలు సేకరించే రుణాల సేకరణ సెప్టెంబరు 1 వ తేదీనుండి 6 వ తేదీవరకు గడువు నిర్ణయించబడింది వివిధ రాష్ట్రాలు ప్రకటించిన గడువు లోపల ప్రకటిత మొత్తాలలో రుణ సేకరణ జరిగితే, ఎట్టి ప్రకటన లేకుండానే సేకరణ నిలిచిపోతుంది

మహారాష్ట్ర, గుజరాత్‌లు రు. 100 శాతం, మిగిలిన 13రాష్ట్రాల బ్యాంకులుదర రు. 99 50 శాతం నిర్ణయించబడ్డాయి.

అన్ని రాష్ట్రాలు కంటే మహారాష్ట్ర రుణసేకరణలో రు 22 కోట్లు ప్రకటించి అగ్రస్థానం ఆక్రమించింది. తరువాత తమిళనాడు రు. 20 కోట్లు. గుజరాత్ రు.16 కోట్లు ప్రకటించాయి.

వివిధరాష్ట్రాలు యీక్రింద తెలిపిన మొత్తాలలో రుణాలు సేకరిస్తాయి:

ఆంధ్ర రు. 14.50 కోట్లు అస్సాం రు. 4.50 కోట్లు. బీహార్ రు. 5.60 కోట్లు. గుజరాత్ రు. 10.00 కోట్లు హర్యానా 5.00 కోట్లు. కేరళ 6.00 కోట్లు. మహారాష్ట్ర 22.00 కోట్లు, మైసూర్ 10.00 కోట్లు, మధ్యప్రదేశ్ 8 00 కోట్లు, ఒరిస్సా 6.50 కోట్లు, రాజస్థాన్ 7.00 కోట్లు తమిళనాడ్ 20 కోట్లు, ఉత్తర ప్రదేశ్ 13.00 కోట్లు, పశ్చిమ బెంగాల్ రు. 11 00 కోట్లు రుణ సేకరణ చేస్తాయి.

పై రుణాలమీద ప్రతి ఆరునెలలకు వడ్డీ చెల్లింపబడుతుంది. అయితే అన్ని రుణాలను చెల్లించే వడ్డీపై 1961 ఆదాయపు పన్ను చట్టంమేరకు పన్ను వసూలు చేయబడుతుంది.

డబ్బు చెక్కుగా గాని, నగదు రూపంలో గాని చెల్లింపవచ్చును.

బెనారస్ యూనివర్శిటీ చట్టం మార్పుకు బిల్లు

(1వ పేజీ తరువాయి)

బిల్లును ప్రవేశపెట్టారు.

బిల్లును త్వరితంగా ఆమోదించేందుకు పార్లమెంటు ఉభయ సభలు సహకరిస్తాయని ఆశాభావాన్ని శ్రీ రావు వెలిబుచ్చారు. అలా అయితే గజేంద్రగడ్కర్ కమిటి సిఫార్సుల ప్రకారం కొత్త కార్యక్రమాన్ని సెప్టెంబర్ నుండి ప్రారంభమయ్యే యూనివర్శిటీలో వసేక పెట్టటం సాధ్యమవుతుందనిఅన్నారు.

బిల్లులోని ముఖ్యాంశాలు:

1. యూనివర్శిటీ కోర్టును సలహా దారుగా పునర్వ్యవస్థీకరించటం. సభ్యత్వాన్ని తగ్గించటం.

2. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌ను. ఆర్థిక కమిటీని పునర్వ్యవస్థీకరించటం.

3. అకాడమిక్ కౌన్సిల్ స్థాయికమిటీల రద్దుచేయటం.

4. వైస్-చాన్సలర్‌ను ఎన్నికచేసే విధానాన్ని మార్చటం. వైస్ ఛాన్సలర్ పదవిని కాలపరిమితిని తగ్గించటం.

5. రెక్టార్ పదవి కాలాన్ని మార్పు చేయటం.

యూనివర్శిటీ మామూలుగా పనిచేసేందుకు గజేంద్రగడ్కర్ కమిటీ మొదటి సిఫార్సులను అమలుపరచేందుకు ఈ బిల్లు ఉద్దేశింపబడింది.

కమిటీ నివేదికను సభ్యులు అందజేసు ఐతలేదని శ్రీ సికాలుబరావు (జనసంఘ్) అన్నారు.

బెల్జియంలో 200 మంది పారిశ్రామికులు

కాంగోకిక్కురు ఈ నెల 12 వ తేదీన పర్యటన పడ్డారు.

శ్రీ అరోరా పునరుద్ఘాటన

శ్రీ సంజీవరెడ్డికి ఓటు చేయబోనని

లక్నో, ఆగస్టు 12

రాష్ట్రపతిఎన్నికలో కాంగ్రెసుపార్టీ అభ్యర్థి శ్రీ సంజీవరెడ్డికి ఓటు చేయడానికి నిరాకరిస్తూ, సీనియర్ ప్రధాని యూనియన్ నాయకుడైన శ్రీ వి. వి. గిరికి ఓటువేస్తానని ప్రకటించిన కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు శ్రీ అటల్ అరోరా నేడొక ప్రకటనలో తన నిర్ణయాన్ని పునరుద్ఘాటించారు

కాంగ్రెసు అభ్యర్థిని కాదని దిగా పార్టీ పార్లమెంటరీ సంస్థ ఎంచుకున్నదని, అ సిద్ధాంతాన్ని ఆమోదించడమేనని ఏ. ఐ. సి. సి. ఆదేశించలేదని ఆయన అన్నారు.

దేశంలో అత్యంత ఉన్నత పదవికి జరిగే ఎన్నిక తన ఉద్దేశంలో పార్టీ ఆ దేశం (పదవి) సమస్య. పార్టీలోని పిత్తంద్రాన్ని ఎట్టుకోడం సమస్యకాదని కూడా ఆయన తెలిపారు.

తీవ్ర సమస్య అని శ్రీ సాదిక్ అలీ ప్రకటన

శ్రీ వి.వి. గిరిని బలపరుస్తానని శ్రీ అటల్ అరోరా చేసిన ప్రకటన నిజమైతే అది తీవ్రమైన విషయమని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ నేడొక ప్రకటనలో తెలిపారు.

శ్రీ సంజీవరెడ్డి ప్రచార నిమిత్తం ఆయన నేడు దండీపుర్‌కు వచ్చారు.

శ్రీ సంజీవరెడ్డి కాంగ్రెసు అభ్యర్థి గనుక ఆయనను కాంగ్రెసు వాదులంతా విధిగా బలపర్చాలని ఆయన అన్నారు.

శ్రీ గిరికి శ్రీ తెన్నేటి విశ్వనాథం మద్దతు

రాష్ట్రపతి పదవికి ఎన్నిక కావడానికి తగిన యోగ్యతలున్న శ్రీ వి. వి. గిరికి ఓటువేయవలసిందిగా శాసనసభ్యులకు, పార్లమెంటు సభ్యులకు పార్లమెంటు సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు విజ్ఞప్తి చేశారు.

కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలోనున్న మంత్రులు పలువురిని వినియోగించడానికి అవకాశమున్నది ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రి ప్రచారం చేయడానికి వీలున్నది. వ్యక్తిగతంగా ప్రచారం చేసినందు వల్ల ఓటర్లపై ఆ ప్రభావం పడుతుంది. అందుచేత రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ప్రధాని, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు అలాటి దర్శనాలు పాల్పడకుండా వాస్తవమైన ప్రజాస్వామిక వాదులుగా రుజువు పరచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ నిజలింగప్పకు శ్యామానందమిశ్రా విజ్ఞప్తి

పార్లమెంటు సభ్యులారా శ్రీమతి తారకేశ్వరీ సిన్హాపై క్రమశిక్షణారాహిత్య ఆరోపణను పార్లమెంటరీ వార్షిక నివేదికలాని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఉపనాయకులు శ్రీ శ్యామానందమిశ్రా పార్టీ అధ్యక్షులు శ్రీ నిజలింగప్పకు విజ్ఞప్తి చేశారు.

పార్లమెంటరీపార్టీ సభ్యునిపై ఆరోపణ ఎస్తే దానిని కేంద్ర పార్లమెంటరీపార్టీ స్థాయిలోనే సామాన్యంగా పరిశీలించవలసి వుంటుందని ఆయన చెప్పారు.

కొత్తగూడెం కాల్పులపై న్యాయ విచారణ

డాక్టర్ గౌడ్ డిమాండ్

హైదరాబాదు, ఆగస్టు 12

ఈ నెల 5 వ తేదీన కొత్తగూడెంలో జరిగిన పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరిపించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు డాక్టరు రాజబహదూర్ గౌడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి రాసిన లేఖలో డిమాండ్ చేశారు

బాధ్యతైన అధికారులను శిక్షించాలనీ, కాల్పుల్లో మరణించిన వారి కుటుంబాలకు తక్షణమే తగిన నష్టపరిహారం యివ్వాలని శ్రీ గౌడ్ డిమాండ్ చేశారు.

లాఠీఛార్జీనీ, బాష్పవాయువుగాని ప్రయోగించలేదనీ, ఎటువంటి హెచ్చరిక లేకుండా కాల్పులు జరిపారని ఆయన స్పష్టపరిచారు.

శ్రీ గౌడ్ రాసిన లేఖలో ఈ క్రింది వివరాలు వున్నాయి.

శ్రీ వెంగళరావుకు బలపరచే ముఠావాదు బయటినుండి ఒక ట్రక్కునిండా మందిని తీసుకువచ్చారు. మంత్రిని బలపరచేవారు తమకు కొట్టారని తెలిసేందుకు వర్తకులు స్థానికప్రజలు ప్రయత్నించారు. ఈ ప్రజావేదనే అతిగ్రగగావుంది పోలీసులు కాల్పులు జరిపారు.

నేత్రదాన ప్రచార వారోత్సవం

అక్టోబరు 2 నుండి మొదలు పెట్టాలని "విద్యార్థులు" నిర్ణయం

హైదరాబాదు, ఆగస్టు 12

అక్టోబరు 2 వ తేదీ నుండి నేత్రదాన ప్రచారం గావించాలని హైదరాబాదు "విద్యార్థులు" కార్యవర్గకమిటీ ఈనెల 10 వ తేదీన సమావేశమై తీర్మానించింది.

ఈ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సభకు డాక్టరు వి. శివారెడ్డి అధ్యక్షతవహించారు.

అందులో పాల్గొన్న ప్రధానంచేసే నేత్రదాన ప్రాముఖ్యతనుగురించి తెలిపే చిత్రాలను తీసి గ్రామీణ ప్రాంతాల్లో ప్రదర్శించాలని తీర్మానించారు.

జోండ్-7 తిరుగు ప్రయాణం

మాస్కో, ఆగస్టు 12

చంద్రుని చుట్టూ పరిభ్రమించిన సోవియట్ వ్యోమనౌక జోండ్-7 తిరిగి భూమి వైపుకు వస్తున్నదని చంద్రుని మీద పనానుశ్రీ దింపడానికి జరిగే ప్రయత్నంలో యిది ముందు చర్య అని పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ జోండ్ 7 చంద్రకక్ష్యలోపరిభ్రమిస్తూ చంద్రుని సమీపంలోవున్న ప్రాంత లోతైన స్వరూప స్వభావాలను పరిశీలించిందనీ చంద్రోపరి తలాన్ని ఫొటోలు తీసిందని సోవియట్ అధికార వార్తాసంస్థ టాస్ తెలిపింది

గత శుక్రవారం యీ జోండ్-7ను ప్రయోగించిన విషయం వారమలెరిగినదే.

ఇదివరకు ప్రయోగించబడిన జోండ్-6 హిందూమహాసముద్రంలోనూ జోండ్ - 8 సోవియట్ ప్రాంతంలోనూ దిగిన విషయం పాఠకులెరిగినదే.

జోండ్ ప్రయోగాల క్రింద పంపబడుతున్న అంతరిక్షనౌకలు లూనార్ ప్రయోగాల క్రింద పంపబడే నౌకలంటే పెద్దవనీ మన స్థులను తీసుకొని పోగలవని పత్రికలేఖరులు భావిస్తున్నారు.

అరోరా విజ్ఞప్తి

(1వ పేజీ తరువాయి)

సట్టుగా పార్టీ ఓట్లను పోలింగ్ బూత్‌లకు తోలుకుండా ఓటర్ల చైతన్యవంతమైన మద్దతుపై కాంగ్రెసు అభ్యర్థిపై నే ఆధారపడి గా, సక్రమంగా ఎన్నికలు నిర్వహించవలసిందిగా అవకాశం లభిస్తుందన్నారు.

శ్రీ గిరికి ఓటు చేయడానికి అనుమతించవలసిందిగా ప్రధానికి కోరుతూ శ్రీ గిరికి ఓటు చేయాలనుకుంటున్నానని, దయచేసి తనను అనుమతించవలసిందని. శ్రీఅరోరా అభ్యర్థించారు.

తనకు వ్యక్తిగతంగా శ్రీ సంజీవరెడ్డిపై ఎటువంటి వ్యతిరేక భావం లేదని, కాని శ్రీ రెడ్డిని ఎన్నిక చేసిన పద్ధతి తనకు అసంతృప్తిని కలిగించిందని, ఆ మాటకు వస్తే మీకు కూడా యీ విషయంలో అంతగా సంతృప్తికరంగాలేదని శ్రీఅరోరా ప్రధానికి తెలియజేశారు.

మతవాద పార్టీలు, అభివృద్ధి నిరోధక శక్తులు మద్దతు శ్రీ నిజల

102 కుటుంబాలకు 204 ఎకరాల బంజరు మంజూరు

కావలి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం, కమ్యూనిస్టుసమితి కృషి ఫలితంగా

కావలి, ఆగస్టు 12

నెల్లూరుజిల్లా, కావలి తాలూకా, బోగోలు ఫిర్కా, జక్కేపల్లి గూడూరు గ్రామంలో అనాధీనం, పుంజ, శివాయిజమ ఎలాంటి అక్షేపణలు లేని వివిధ సర్వే నెంబర్లలోని మొత్తం 409 ఎకరాల 56 సెంట్లలో 204 ఎకరాలకు కావలి తాలూకా వ్యవసాయ కార్మికసంఘం, తాలూకా కమ్యూనిస్టు సమితి కృషి ఫలితంగా హరిజన, అరుంధతీయ, గిరిజన, ఇతర వెనుకబడిన కులాలవారికి 102 కుటుంబాలకు పట్టాలు మంజూరుఅయింది.

తాలూకా కమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ కార్మికసంఘం వివిధ సర్వేనెంబర్లు సేకరించి జక్కేపల్లి గూడూరు, అరుంధతీయపాలెం, అనంతభొట్లపాలెం బ్రిటిక్ గ్రామాలకుచెందిన హరిజనఅరుంధతీయ, గిరిజన,వడ్డెర, తదితర కులస్తులచేత అర్జీలు పెట్టించడం, తాలూకా, జిల్లా అధికారవర్గాలకు సంఘం నాయకత్వాన పాయదారాలెళ్ళి ఆందోళన చేయడం జరిగింది.

మార్చి 30 వ తేదీన జిల్లా కలెక్టరు అరుంధతీయపాలెం వచ్చినపుడు స్వయంగా అర్జీలు స్వీకరించడం జరిగింది. అలాగే నెల్లూరులో జిల్లా కలెక్టరుకు ఏప్రిల్ 18 వ తేదీన ప్రకటన వ్యవసాయ కార్మిక సంఘాధ్యక్షుడు శ్రీ స్వర్ణ వేమయ్య, కావలి తాలూకా సంఘ కార్యదర్శి శ్రీ సేకు బాసింద స్వయంగా అర్జీలు అందించి వివరించారు.

తర్వాత శ్రీ స్వర్ణ వేమయ్య, జిల్లా, తాలూకా డెవిన్యూ అధికారులకు ప్రాతపూర్వకంగా తెలిపారు. ఈ కృషి ఫలితంగా మొత్తం 409.56 సెంట్లకు 204 ఎకరాలను ప్రస్తుతం జక్కేపల్లి గూడూరు, అరుంధతీయపాలెం గ్రామాలకు చెందిన 102 కుటుంబాలవారికి శాశ్వతిక పట్టాలు మంజూరుచేసియిచ్చారు.

ఇక అనంతభొట్లవారి బ్రిటిక హరిజన, వడ్డెరకులస్తులకు యివ్వాల్సివుంది. మిగిలిన 205.56 సెంట్ల భూమిని ఈ ప్రాంతం వ్యవసాయ కార్మికుల కివ్వాల్సివుంది. శాశ్వతిక పట్టాలకు యిచ్చిన భూములను ఆ భూములు ఎక్కడెక్కడ వుండే భూమి కూలి వుంది.

ఎలాంటి అక్షేపణలు లేని భూములకు డి. పాస్‌లు, సర్వేనెంబరు పట్టాలు యివ్వాలి.

ఈ భూములలో పాలా మంది యింతకు మునుపు సాగు చేస్తున్న వారికి ఆ భూములు యివ్వాలి. సర్వేయడంచేత సర్వే చేయుంచి ఎవరికి వారికి ప్లాట్లు పట్టకుంచి యివ్వ వలెనని, పట్టా పాసుబుక్కులు విధిగా మరొకరికిచ్చినా అలనుబడి జరుగుతుంది. గనుక దీన్ని గుర్తించి తాలూకా, జిల్లా రెవిన్యూఅధికారులు న్యాయం కలుగజేయాలని కావలి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ సేకు బాసిం విజ్ఞప్తి చేస్తున్నారు.

బంగారు కంట్రోలు బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 11

బంగారు కంట్రోలు సవరణ బిల్లు (1969) ను నేడు లోక్ సభ ఆమోదించింది.

ఈ విషయమై గతంలో దాఖలేయబడిన అర్జీలెన్నిటో అనంగీకారాన్ని తెలుపుతూ శ్రీ కె. ఎల్. గుప్తా (జనసంఘ్) ప్రతిపాదించిన తీర్మానాన్ని మూజువాణి ఓటుతో సభ తిరస్కరించింది.

బిల్లును ప్రజాభిప్రాయానికి సంపాలన్న సవరణలను కూడా సభ తిరస్కరించింది.

ప్రస్తుత చట్టంలో సుప్రీంకోర్టు కొట్టివేసిన నిబంధనలను ఈ చర్య భర్తీచేయగా మెరుగుపడుచుతుందని, చర్చకు జవాబిస్తూ, ఆర్థిక శాఖ స్టేట్‌మంత్రి శ్రీ ప్రకాష్‌చంద్ర సేఠీ చెప్పాడు.

కోర్టు అభిప్రాయాల కనుగుణంగా బిల్లులో మార్పులు చేయడమేగాక, పరిపాలనా విధానాన్ని దృఢం చేస్తూ కొన్ని యితర మార్పులు చేయబడినవన్నాడు.

డి. 60 వేలకు మించి బంగారు అభరణాలుగలవారు తమ అభరణాల వివరాలను ప్రకటించాలని, కాబట్టి సామాన్య వ్యక్తులను బాధిస్తున్నారన్న వాదనకు అర్థం లేదన్నాడు.

స్వర్ణకారులవద్ద ఏ కాలంలో అయినా 300 గ్రాముల బంగారం వుండటంపై ప్రస్తుత చట్టంలో ఆంక్ష వున్నదని, అనలు చట్టంలో ఆ పరిమితి 100 గ్రాములేనని చెప్పాడు. స్వర్ణకారునివద్ద వుండే అభరణాలపై ఇప్పుడు పరిమితి ఏదీ లేదన్నాడు.

నేడు ప్యాపారులు, స్వర్ణకారులు పాత అభరణాలను క్రొత్తవాటిగా చేయడంలోనే ఎక్కువగా నిమగ్నులై వుంటారన్న వాదన పూర్తిగా సరికాదన్న అభిప్రాయంతో మంత్రి విభేదించాడు.

స్వర్ణకారులు తమ సర్టిఫికెట్లను ప్రతి సంవత్సరం పునఃధ్రువీకరించవలసిన అవసరం ఇక లేదన్నాడు: సర్టిఫికేట్లుగల వారి కుటుంబాల నుండి గాక ఇతరుల కుటుంబాల నుండి పట్టే దినపత్రికలు గూడా ఎరిగివుండడానికి కార్యనిర్వాహకులకి అధికారం ఇవ్వబడిందని మంత్రి చెప్పాడు.

కె. సి. కెనాల్ 27 వ లాకు క్రింద నీరు సప్లయి బంద్

రైతుల ఆందోళన

ఆళ్ళగడ్డ, ఆగస్టు 12

కర్నూలుజిల్లా, ఆళ్ళగడ్డతాలూకాలో 27 వ లాక్కుక్రింద ప్రతి సంవత్సరం జూన్ 10 వరకూ నీరుసప్లయి అయ్యేది. కాని ఈ సంవత్సరం జూన్ 30 న మాత్రం కొద్దిగా నీరు సప్లయి అయింది. తరిగి జూలై మొదటివారంలో నీటి సప్లయి ఆగిపోయింది

అప్పటివరకూ జూలై రెండవ వారం వర్షం రావటం, కొద్దిమంది రైతులుమాత్రం గడ్డి నాటు పోయటం జరిగింది ఆగస్టు 1 వ తేదీ నుండి మరల నీటి సప్లయి ఆగిపోవ ఉంతో, నారు మన్ను దెబ్బతినటం ప్రారంభ మయింది.

ఎక్కువ భాగం రైతులు నాటుపోయలేదు. పోస్తామనుకుంటే నీరు లేదు. వారం దినములలో నీరు సప్లయి చేయకపోతే నారు పోసే కాలం దాటిపోయి, మొత్తం ఉత్పత్తి దెబ్బతినే ప్రమాదముంది. ఈ దుస్థితి రైతులను ఆందోళనలో ముంచెత్తుతూ వుంది.

ప్రభుత్వ పారిశ్రామిక సాంకేతిక కార్మికుల సదస్సు

హైదరాబాదులో అగస్టు 17 న

హైదరాబాదు, ఆగస్టు, 11

తక్షణం సంతృప్తికరంగా వేతన పునర్నిర్ణయంకోసం, కడుపుభత్యంలో కోతల అపుదల, వెంటనే ప్రావిడెంటు ఫండు వాపసు, పి. డబ్ల్యు. డి. వర్క్‌షాపు, హైదేవ్ ఎంప్లాయీస్ మధ్య కడుపుభత్యంలో వ్యత్యాసాల లొంగింపుకై ఈ శాసనసభ సమావేశ కాలంలో సమష్టి కార్యావరణ పథకాన్ని రూపొందించేందుకు ప్రభుత్వ శాఖలలోని ప్రాతపూర్వకంగా తెలిపారు. ఈ కృషి ప్రారిశ్రామిక, సాంకేతిక కార్మికుల ట్రేడ్ యూనియన్ల సమన్వయ ప్రభుత్వ ట్రేడ్ ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర కమిటీ తీర్మానించింది.

డాక్టర్ రాజబహదూర్ గౌడ్ నాయకత్వాన నిన్న యిక్కడ కేంద్రకమిటీ సమావేశం జరిగింది.

పై సదస్సును హైదరాబాద్‌లో ఆగస్టు 17 వ తేదీన జరపాలని నిర్ణయించారు. కార్మికుల డిమాండ్ల పరిష్కారానికై అందరు కార్మికులను పక్కకోలాలనికి సన్నద్ధంచేసే నిమిత్తం, అన్ని యూనియన్లను సదస్సుకు ఆహ్వానించాలని నిర్ణయించింది.

1953 సంవత్సరం నుండి యిప్పటివరకై ప్రభుత్వ పోరంబోకును తమకు కేటాయించవలసింగా డిమాండు చేస్తున్న కర్నూలు ప్రభుత్వ ప్రెస్సు కార్మికులపై సానుభూతిగా ఆ భూమిని జరిపినదాడి వారినాయకులనరెస్టును మరొక తీర్మానంలో కేంద్ర కమిటీ ఖండించింది. ప్రభుత్వ భూములను ఆక్రమించడమే వృత్తిగాగల కొందరు వ్యక్తులకు ప్రభుత్వంలోను, పోలీసు వర్గాలోను, పలుకుబడి వున్నట్లు స్పష్టమౌతోంది. వారు లోగడ యీ పోరంబోకులో కొంతభాగాన్ని ఆక్రమించారుకూడా.

వెంటనే ప్రెస్సుకార్మికులపై కేసులను ఉపసంహరింపకుండా, పోరంబోకును వారికి కేటాయించవలసిందిగా కేంద్ర కమిటీ డిమాండ్ చేస్తోంది.

ప్రెస్సు కార్మికులు సాహసోపేతంగా పోరాటం జరిపినందుకు కేంద్ర కమిటీ వారిని అభినందిస్తూ, వారిపట్ల పూర్తి సంఘీభావాన్ని సహకారాన్ని ప్రకటించింది.

విప్లవ కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా

విజయనగరంలో

విజయనగరం, ఆగస్టు 12

విజయనగరంలో విప్లవ కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తగా వుండుండిన శ్రీ యన్. నారాయణరావు, ఆ పార్టీ కార్యకర్తృత్వానికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా ఇచ్చాడు.

విప్లవ కమ్యూనిస్టుపార్టీ కార్యకలాపాలపై విసుగెత్తి రాజీనామా ఇస్తున్నట్లు ఆ ప్రకటనలో తెలియజేశాడు.



పల్లెర్లమూడిలో నూజివీడు బ్యాంకునుండి సమిష్టిగా అప్పుతెచ్చుకున్న సన్నకారు రైతులలో ఒకరైన శ్రీమతి బత్తుల మహాలక్ష్మి తన ఇబ్బందుల్ని వివరిస్తున్న దృశ్యం.

కృష్ణా జిల్లాలో గొట్టపు బావుల పథకాలు

గన్నవరం, నూజివీడు, తిరువూరు, తాలూకాల్లో భూమి తనఖా బ్యాంకుల సహాయంతో

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, ఆగస్టు 12

కృష్ణాజిల్లాలో ఒకనాడు ఊసరవెల్లి క్షేత్రాలని పేరుపడ్డ మెట్ట ప్రాంతాల మూలలో సస్యవిప్లవం నారించేందుకు భూగర్భంలో వందలాది ఆకుగుంటల దొర్వి, గొట్టాలుబిగించి ఎలక్ట్రిక్ మోటారు సాయంతో గంగను వెలికితెచ్చి ఉత్పత్తిని అధికాధికంగా సాధించేందుకు గొట్టపు బావులు ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నాయి.

సహకార భూమి తనఖాబ్యాంకులు చిన్న తరహా ఇరిగేషన్ పథకాలకు ఇస్తున్నఅప్పులు ఏవిధంగా రైతులకు ఉపయోగపడుతున్నాయో, ఇటీవలనిజయవాడపాత్రికేయులు గన్నవరం, నూజివీడు, తిరువూరు తాలూకాలలో ప్రత్యక్షంగా చూసే అవకాశం లభించింది.

ప్రాంతీయ అభివృద్ధి పథకాలనే ఇవి మొట్టమొదట కృష్ణాజిల్లాలో అమలు పర్చబడ్డాయి. బావులు, ఫిల్టర్‌పాయింట్లు, బోర్లు, గొట్టపు బావులు, విద్యుత్ మోటారులు, అయిల్ ఇంజనులు ఏర్పాటు చేయుటం, మెట్టభూముల్ని మాగాణి భూములుగా మార్చటం తదితరాలు ఈ పథకం క్రిందకు వస్తాయి.

కృష్ణాజిల్లాలోవ్యవసాయ రీహైనాన్స్ సంస్థ (లోనాలు) బాపు జూన్ 68కో నూజివీడు, తిరువూరు, గన్నవరం భూమితనఖాబ్యాంకులకు మొత్తం 37 లక్షల రూపాయల పథకాలను మంజూరు చేశాయి.

రెండేళ్ళపాటు ఉండే ఈ పథకాలకో నూజివీడుకు 10, తిరువూరుకు 20, గన్నవరంకు 7 లక్షల రూపాయలు మంజూరైనాయి. అయిల్ ఇంజన్ల పథకాలు తిరువూరులో మాత్రం 64 ఇస్తామానికి అంగీకరించాయి. మొత్తం 4 వేల ఎకరాల భూమి ఈ పథకాల క్రింద అభివృద్ధి అవుతుంది. ఒక్కొక్క యూనియల్‌లోనూ నూజివీడు, గన్నవరములలో 10ఎకరాలకన్నా, తిరువూరులో 5 ఎకరాల బావుల అభివృద్ధవుతాయి.

ఈ పథకాలలో 69 జూలై నాటికి నూజివీడులో 10.80 లక్షలు, తిరువూరులో 5.59 లక్షలు గన్నవరంలో 4 లక్షల రూపాయల వరకు అప్పు పెట్టారు. నడుస్తూ 1298, 243, 394 ఎకరాల భూమిలో ఈ పథకాలను 1969-70 లోగా అమలు పర్చేందుకు కృషి చేస్తున్నారు.

వ్యవసాయ రీహైనాన్స్ కార్పొరేషన్ ఆమోదించిన 'ఆగ్‌వెల్' పథకం 69 జూలై నుండి అమలుపర్చబడుతున్నది. మూడేళ్ళ పాటు ఉండే ఈ పథకంలో 2100 ఎకరాలకు విస్తరించి 25 లక్షల అప్పుతో 150 డగ్‌వెల్‌లు, 270 బోర్‌లు, 150 విద్యుత్ మోటార్‌లు, 40 డీసెల్ ఇంజనులు తదితరాలు అభివృద్ధిపర్చాలని ప్రతిపాదించారు.

ఇవికాక రీహైనాన్స్ సంస్థ అనుమతి కోరకై 44.65 లక్షల రూపాయల అప్పుతో 8 వేల ఎకరాల అభివృద్ధి గావించే రెండు పథకాలు పెండింగ్‌లో ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ సహకార సెంట్రల్ భూమి తనఖా బ్యాంకు హైదరాబాద్ వారు 11184 ఎకరాలలో, 89.42 లక్షల అప్పుతో ఆమోదించిన పథకాలు కూడా పాలుగున్నాయి.

ప్రస్తుతం గన్నవరం, నూజివీడు, తిరువూరుభూమితనఖా బ్యాంకులు,ఒకటిగా రూపొందగల రైతుకు అప్పులిచ్చి వందలాది అభివృద్ధి పరచగోవడానికి రైతుకు సహకరిస్తున్నాయి.

ఇందులో నూజివీడు బ్యాంకు రాష్ట్రంలో ప్రథమస్థానాన్ని పొందటమేగాక దేశం మొత్తం పైనే ప్రథమంగా గణతికెక్కింది.

దుట్టా చిట్టిరకులు మధ్యలో కనుపించిందుగా కొన్ని ఎకరాల వద్దని వందలు ఇచ్చి ఈ బ్యాంకులు ఇచ్చిన అప్పులు పలితం అని చెప్పాల్సి వుంటుంది.

తిరువూరు ప్రాంతాలలో ఆరేళ్ళపాటు వర్షం అనేది ఏమిటో తెలియని పరిస్థితి కడుపు వాతపడ్డ అనంతరం ఈ బోర్‌వెల్ పథకాలతో గలగల ప్రవహించే నీటిని రైతు దేవ్యానికి సద్వినియోగ పర్చుగలుగుతున్నాడు.

ఈ బ్యాంకు కృషివల్ల ఎకరం, రెండకరాలుగల్గిన అయిదుగురుకరిసి వల్లెర్లమూడికో 10 వేలు సహాయంపొంది,సమిష్టిగా బోర్‌వెల్ ఆయిల్ ఇంజన్ పెట్టుకొని అధిక ఉత్పత్తి సాధింపగల్గుతున్నారు.

బత్తుల మహాలక్ష్మి అనే ఆమె ఈ సందర్భంగా తన ఇబ్బందులు చెప్తూ విద్యుత్‌కు నెలనెలా బోలెడు రబ్బు కట్టాల్సివస్తోందని అందుకు అడాను నేనుకు వడ్డీ ఇకిట్టాల్సి వస్తోందని తెలియపరిచారు.

ఈమూడు బ్యాంకులఅధ్యక్షులు శ్రీయుతులు లంకా వేంకటేశ్వరరావు, కె. వి. ఎన్. కొండలరావు, పేట బాపన్నయ్య, కార్యదర్శులు శ్రీయుతులు ఎం. రామానుజయ్య, ఎ. రాధాకృష్ణ, పి. రాజగోపాలరావులు, బ్యాంకుల అభివృద్ధికి కృషిచేస్తున్నారు. ఈ బ్యాంకులకు స్వంత భవనాలున్నాయి. తగు నిధులుంటాయి.

ఈ బ్యాంకు ఇచ్చే సహాయం ఏ కొద్ది మందికోగాక అనేక పేద రైతాంగానికిఅందే బాటలో ఉండేటట్లు చూడటం అవసరం, అంతేకాదు. బ్యాంకులిచ్చే సహాయాన్ని అందుకోవటానికి రైతులంతా ముందుకొచ్చి ప్రయోజనాన్ని పొందియుండాలి.

పెద అవుటపల్లిలో గన్నవరం భూ తనఖా బ్యాంకు ఇచ్చిన అప్పుతో ఒకరైతు ఏర్పాటు చేసుకున్న గొట్టపు బావి

జిల్లా జనసంబంధ శాఖ అధికార్ల హోదా మార్పు

తిరువణి, ఆగస్టు 12

ఆంధ్రరాష్ట్ర జనసంబంధశాఖ అధికారులను జిల్లా జనసంబంధశాఖ అధికారులుగానూ జిల్లా కలెక్టరుకు ఎక్స్‌అఫిషియో సెక్రటరీలుగానూ మార్చడం జరిగింది. ప్రభుత్వ భూములను ఆక్రమించడమే వృత్తిగాగల కొందరు వ్యక్తులకు ప్రభుత్వంలోను, పోలీసు వర్గాలోను, పలుకుబడి వున్నట్లు స్పష్టమౌతోంది. వారు లోగడ యీ పోరంబోకులో కొంతభాగాన్ని ఆక్రమించారుకూడా.

వెంటనే ప్రెస్సుకార్మికులపై కేసులను ఉపసంహరింపకుండా, పోరంబోకును వారికి కేటాయించవలసిందిగా కేంద్ర కమిటీ డిమాండ్ చేస్తోంది.

ప్రెస్సు కార్మికులు సాహసోపేతంగా

లంక భూముల ఆక్రమణకు సన్నద్ధం

దివి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశం నిర్ణయం

నడకుదురు, ఆగస్టు 12

కృష్ణాజిల్లా దివితాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యకర్తల సమావేశం నడకుదురుగ్రామంలో ఆగస్టు 10 వ తేదీన శ్రీ కుంచపటి భగవంతం అధ్యక్షతన జరిగినది. సమావేశమునకు 130 మందికి పైగా కార్యకర్తలు వచ్చారు.

మొదట జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ కారుమంచి దేవసుందర్రావు దివి తాలూకాలో లంకభూములనుగురించి, వాటిఆక్రమణకై పోరాడవలసిన ప్రాముఖ్యతను గురించి వివరించారు. రాష్ట్ర వ్యాపితంగా సాగే ఉద్యమం భూముల ఆక్రమణ ఉద్యమంలో ఈ తాలూకా పేదలు కూడా పాల్గొనాలన్నాడు.

తర్వాత రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ గుజ్జల యల్లమందా రెడ్డి మాట్లాడుతూ యిలా అన్నాడు.

"రాష్ట్ర వ్యాపితంగా అనేక రకాల పంటల్లో లక్షలకొలది యకరాలు న్నాయి. ప్రభుత్వం నీటిని పేదలకు పంచటానికి నిరాకరిస్తున్నది అనేక సంవత్సరాల నుంచి సాగుచేసే వారికి పట్టాలు యివ్వటం లేదు.

భూస్వాములు వందల, వేల యకరాలు ఆక్రమించినా వారిని తొలగించుటకు ప్రభుత్వం ఏమీచేయటంలేదు. కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి తిమ్మారెడ్డి భూస్వాములను బలపరుస్తూ దాహరణంగా ప్రకటనలిస్తున్నారు. ఇది ప్రతిరైతుకు అంతిమదారి. పేదలు పంచట్లు ఆక్రమిస్తే శిక్షలు పడుతున్నారు. ఇలా కర్షకులను నలగగొడుతున్నారు.

రాష్ట్ర వ్యాపితంగా అతిగా ఆక్రమణ ఉద్యమంలో దివి తాలూకాలోగూడా పోరాట కార్యక్రమాన్ని చేపట్టాలని, భూములు ఆక్రమించి సాగుచేయాలని చెప్పారు.

తర్వాత జిల్లా రైతు నాయకులు నండ్ర రామలింగయ్య మాట్లాడుతూ కౌలు తీర్పులను, వ్యతిరేకంగా పల్లవల్లి జమీందారు ఏ విధంగా ప్రభుత్వ భూమి వేల ఎకరాలు ఆక్రమించారో వివరించారు. ప్రభుత్వం వెంటనే యీ భూములను పేదలకు పంచాలని కోరారు. దీనికై పేదలు ముందుకు వచ్చి భూముల ఆక్రమణ జరుపాలన్నాడు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మాలెంపాటి బాలకృష్ణరావు ఉపన్యసిస్తూ యిలా అన్నాడు.

"తాలూకాలో వ్యవసాయ కార్మికులు కృష్ణలంక భూములు సాగుచేయటానికి తయారుగా వున్నారు. రాష్ట్ర వ్యాపితంగా సాగే యీ ఉద్యమంలో భాగంగా యివ్వబడకూడా ఈ ఉద్యమాన్ని జయప్రదం చేయటమే తాలూకాలో ప్రతి కమ్యూనిస్టు ముందున్నది. నిలబడి కృషిచేయాలి.

పేదలనంతా యీ భూములను సాగుపరిచి చెప్పమన్నారు. దీనికై కమ్యూనిస్టుపార్టీ సర్వ విధాల సాయంచేస్తుందని హామీ ఇస్తున్నారు.

పల్లవల్లి జమీందారు క్రింద వున్న ప్రభుత్వ లంకభూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలని కోరాడు.

ఆగస్టు నెలాఖరున దివితాలూకాలో లంక భూముల ఆక్రమణను పూనుకోవాలని తీర్మానించారు.

హత్య కేసులో యావజ్జీవ శిక్ష

రాజమండ్రి, ఆగస్టు 12

తూర్పుగోదావరిజిల్లా అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ రాయ్ మోహన్‌లాల్ ఆగస్టు 8 న కొత్తపేట తాలూకా గోపాలపురం బాలిక హత్య కేసులో తీర్పు చెపుతూ నక్కా నాగేశ్వరరావుకు యావజ్జీవ కారాగార శిక్షవిధించారు.

ప్రాసిక్యూషన్ కథనంప్రకారం "గోపాలపురం జిల్లా పరిషత్ హైస్కూలులో 8 వ తరగతి చదువుతున్న బాలిక పరీక్షల రాయడానికి 13 సంవత్సరాల బాలిక పరీక్ష రాయడానికి ఈ సంవత్సరం మే 5 తేదీన స్కూలుకు వెళ్లుచుండినది.

నాగేశ్వరరావు ఆమెను మభ్యపరచటంతో నూరుపోట్లు పొడిచి గాయపరచగా ఆమె మరుసటి రోజు ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించింది. కాకినాడ రెండవ అడిషనల్ మునసబు మేజిస్ట్రేటు మరణ వాగ్మూలాన్ని రికార్డు చేశారు. రావులపాలెం పోలీసువారు కేసును దర్యాప్తుచేసి కేసును నడిపించారు.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున శ్రీ జి. ఎస్. కృష్ణ, ముద్దాయి తరపున శ్రీ ఎస్. రామలింగ మొదలియార్లు వాదించారు.

జూనియర్ కాలేజీకి రు.45 వేలు వసూలు

ఆళ్ళగడ్డలో

ఆళ్ళగడ్డ, ఆగస్టు 12

కర్నూలుజిల్లా, ఆళ్ళగడ్డతాలూకా నవ నడ్యాలు శ్రీ తిమ్మారెడ్డి, యం. వి. నగర్ సమితి అధ్యక్షులు శ్రీ జి. ఎర్. వెంకటరెడ్డి, సమితి ఉపాధ్యక్షులు శ్రీ చిట్టెం ఈశ్వరరెడ్డి, పట్టణ పంచాయితీ అధ్యక్షులు యన్. వి. సుబ్బారెడ్డి దృఢ సంకల్పంతో కాలేజీకి విరాళాల సేకరణ ప్రారంభించారు.

ఆగస్టు 8 వ తేదీకి సుమారు 45 వేల వసూలు అయినట్లు పంచాయితీ అధ్యక్షులు తెలుపుతున్నారు.

శ్రీ శ్రీకి సన్మాన సన్నాహాలు

అభిమానులు ఆర్థికసాయంచేయాల్సిందిగా సన్మాన సంఘం విజ్ఞప్తి

విశాఖపట్నం, ఆగస్టు 12

శ్రీశ్రీ ని, ఆయన షష్టి పూర్తి సందర్భంలో ఘనంగా సన్మానించుటకు విశాఖపట్నంలో సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంలో శ్రీశ్రీ అభిమానులు, ఆర్థిక సహాయం అంద జేయవలసిందిగా సన్మాన సంఘం ఒక ప్రకటనలో కోరింది.

అరవైఏళ్ళు నిండినా అనవసరిక లేకుండా వనిసాగి 'శ్రీ శ్రీ'. విశాఖలో నట్టిన విశ్వమానవుడు 'శ్రీ శ్రీ'. మానవత్వానికి నివాసం లెత్తిన మహాకవి 'శ్రీ శ్రీ'. మానవత్వానికి మరోపేరు 'శ్రీశ్రీ'. కవిత్వానికి పర్యాయపదం 'శ్రీశ్రీ'.

వచ్చే జనవరి 30 తేదీన 'శ్రీశ్రీ' షష్టి పూర్తి సందర్భంగా వారిని విశాఖలోసన్మానించడానికి సన్నాహాలు చురుగ్గా జరుగుతున్నాయి.

కార్యక్రమానికి సారధ్యంవహిస్తూ స్థానికంగా సన్మాన సంఘం ఏర్పడింది. అన్నివైపుల ఉన్న సాహితీవరులతో సన్మాన సంఘాన్ని విస్తృతపరచి షష్టిపూర్తి ఉత్సవం పెద్ద ఎత్తున నిర్వహించాలి.

ఈ సందర్భంలో శ్రీశ్రీ రచనల సన్నిహిత విశ్లేష సంపుటాలుగా వెలువరించడానికి. శ్రీశ్రీ సాహిత్య సంచికను ప్రచురించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ కార్యక్రమం అంతా జయప్రదంగా నెరవేరడానికి అందరి అండదండలూ అవసరం. ఆర్థిక సహాయం ఎంతయినాకావాలి. కాబట్టి "'శ్రీశ్రీ' మిత్రులూ సాహితీవరులూ మాతో సహకరించి ఉదారంగా విరాళాలు యివ్వవలసిందిగాకోరుతున్నాం.

చెక్కులు ప్రధాన పోస్టల్ ఆర్డరు (క్రాసిచేసి.) శ్రీశ్రీ సన్మాన సంఘం పేర రిగువ చిరునామాకు పంపమని మనవి.

విరాళాలు ఇచ్చిన వారి పేర్లు తాదితా సాహిత్య సంచికతోపాటు ప్రచురింపబడగలవు.

విరాళాలు పంపేచిరునామా కార్యదర్శి శ్రీశ్రీ సన్మాన సంఘం, 13-11-1 ఎల్లమ్మతోట అంజనీ. విశాఖపట్నం 2 కు పంపవలసినదిగా కోరుతున్నాము.

చేతివృత్తం వారి సమావేశ ఆగస్టు 12, 13 తేదీలలో హైదరాబాదులో జరుగుతున్నది.

హరిజన హాస్టల్ నిర్మాణావశ్యకత

— భద్రాచలంలో

భద్రాచలం, ఆగస్టు 12

భద్రాచలం, దుమ్మగూడెం, పర్ణశాల, వెంకటాపురం, గొల్లగూడెం, కూనవరం గ్రామాలలో హైస్కూళ్ళున్నవి. ఇవిగాక అనేకఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలలు,హాస్టళ్ళు వున్నవి. భద్రాచలం కేంద్రంలో జూనియర్ కాలేజీని నిర్మించే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నది. ఈ స్కూళ్ళన్నింటిలో భరతఖండాల సంఖ్యలో హరిజన విద్యార్థులున్నారు.

అతి దీనవారయిన వీరికి పై చదువులకు వెళ్ళాలంటే ఖర్చులు భరించ లేకపోవడం వలన చదువు కూడా లేకపోవుటవలన ఎక్కువగా చదువుసాగించలేకపోతున్నారు. ప్రస్తుతం భద్రాచలం పంచాయితీ సమితిచే నిర్వహింపబడుచున్న సోషల్ వెల్‌ఫేర్ హాస్టలులో (పెద్దాస్థ్రైబ్స్) అనగా కోయ విద్యార్థులకు మాత్రమే ప్రవేశం దొరుకుచున్నది.

హరిజన విద్యార్థులకు అవకాశం దొరుకుటలేదు. అందువలన వివిధ పాఠశాలల నుండి, భద్రాచలం స్కూలులో చదువుచున్న హరిజన విద్యార్థులకు భోజన వసతి లేనందున సాధారణంగా 8 వ తరగతినుండి చదువులను విరమించుకొనుచున్నారు.

ఈ హాస్టలులో ప్రస్తుతం 70 ఎడ్మిషన్లు వరకు అవకాశమున్నది. ఇందులో ప్రస్తుతం 30 మంది విద్యార్థులు మాత్రమే (కోయ విద్యార్థులు) చేరియున్నారు. మిగతా సీట్లు ఖాళీగానున్నవి. అని గిరిజన విద్యార్థులకు కేటాయింపబడినట్లు చెప్పుచున్నారు. ఒకవేళ గిరిజన విద్యార్థులు దొరకకపోతే మరికొందరు రావచ్చును.

గాని హరిజన విద్యార్థుల, విద్యార్థినుల సంగతేమిటి? వీరు అతి దీనవారయినందున పుస్తకాలు కొనుటకు బట్టలు, వగైరా తమ విద్యకు సంబంధించిన సామానులు కొనుటకే డబ్బులేక అవస్థలు పడుచున్నారు. భోజన వసతి లేనయెడల అసలు చదువులు సాగించలేరు.

భద్రాచలం డివిజన్ మొత్తానికి కలిపి భద్రాచలం కేంద్రంలో ఒక హరిజనహాస్టలు నిర్మించినట్లయితే విద్యార్థులకుభోజన వసతికి అవకాశముంటుంది. ఏజన్సీ ప్రాంతంలోని ఈ హరిజనుల సంఖ్య పెద్ద మొత్తంలోనే వున్నది. వీరిమేలు,చదువుకొనికి ఇంతవరకు ఏ విధమైన ఆలోచనలేట్టు కనబడుచున్నది. ఈ పేద విద్యార్థులకు కనీసం స్కూలర్ షిప్‌లు కూడా యిచ్చుటలేదు. గాన ప్రతి స్కూలులో ఆది ఆంధ్ర విద్యార్థి విద్యార్థినులకు ప్రతివారికి వారి వారి తరగతులు స్థాయిని బట్టి అందరికి స్కాలర్ షిప్‌లు ఇవ్వాలి.

వీరికి పుస్తకములు ఇతర స్కూలు అవసరంగల వస్తువులు ఫ్రీగా సప్లయి చేయాలి. ప్రస్తుతం సెమ్యూల్డ్ ట్రైబ్స్ కు యిచ్చే అన్ని అవకాశాలను వీరికి వర్తించే టట్లు జి.వో. మరు తెమ్మని. ఈ ఏజన్సీ ప్రాంత హరిజనులకు కూడా అవకాశం కల్పించాలి. హరిజన హాస్టలు నిర్మించే వరకు ప్రస్తుతం భద్రాచలం కేంద్రంలోనున్న సోషల్ వెల్‌ఫేర్ హాస్టలులో హరిజన విద్యార్థులకు ఎడ్మిషన్‌కు అవకాశము కల్పించుటకు గాను ట్రైబల్ వెల్‌ఫేర్ డైరెక్టరుగారు, సోషల్ వెల్‌ఫేర్ కాబామయ్యలు. ఈ విషయంలో తోడ్పాటు చేసుకోవలసి వుంది. ఈ హాస్టలులో హరిజన విద్యార్థి, విద్యార్థినులకు భోజనవసతి ఏర్పాటుకొరకు, భద్రాచలం పంచాయితీ సమితి లగిన ఉత్తర్వులు పంపవలసినదిగా ఖమ్మంజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ వి. భూపతిరావు కోరుచున్నారు.

ఈ విషయమై శ్రీ భూపతిరావు సోషల్ వెల్‌ఫేర్ మంత్రికి ఒకలేఖ కూడా రాశారు.

తుపానుకు నష్టపడ్డ శాలివాహనులు

ఆర్థికసాయానికై విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 12

తుపానుకు నష్టపోయిన శాలివాహనులకు ఆర్థిక సహాయం చేయాల్సిందిగా కృష్ణాజిల్లా శాలివాహన సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ సుబ్బదేవర శీతారామయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

కుండలు చేయుటకై బిల్వ వుంచిన మట్టి యితర పరికరాలు నీటిలో కొట్టుకొని పోవటం, కొందరి ఇండ్లు కూలిపోవటం జరిగింది.

ప్రభుత్వం సానుభూతితో విచారించి శాలివాహనులకు తగిన విధంగా ఆర్థిక సాయం, స్వల్ప వడ్డీతో దీర్ఘకాలిక వాయిదాలపై మరమ్మతులు తదితర అ

విశాలాంధ్ర

1969 ఆగస్టు 13 బుధవారం

గాలిలో సామ్రాజ్యాలు గరిడీలు

ఓట్లు సంపాదించుకుని, తద్వారా కేంద్రంలో తన అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలన్న కాంగ్రెసుపార్టీ ప్రయత్నమే బ్యాంకుల జాతీయకరణమని శ్రీ సి. రాజగోపాలాచారి మైలాపూర్‌లో ఒక బహిరంగసభలో చెప్పారు.

సమాజ సంక్షేమంగాని, దేశఆర్థిక సౌభాగ్యంతో ప్రమేయం లేకుండా నిరక్షరాస్యులైన వోటర్లకు సంతోషం కలిగే విధంగా పథకాలపై ఖర్చు పెట్టబడుతుందని వారి చిన్న వివరణ

కాంగ్రెసేతర ప్రభుత్వాల అండదండలు సంపాదించుకొని తద్వారా తన వ్యక్తి గౌరవాన్ని పెంపొందించుకోడానికి ప్రధాని ఇవన్నీ చేస్తున్నట్లు శ్రీమతి సుచేత కృపలానీ అహమ్మదాబాదులో మాట్లాడుతూ అన్నారు.

ప్రధాని పేదలమీద దయవుంది. దేశ ఆర్థిక వ్యవస్థను బాగుచేయటానికి బ్యాంకులను జాతీయం చేయలేదని, తమ రాజకీయ మనుగడకోసం ఆమె ఈ చర్య తీసుకున్నదని శ్రీ బలరాజ్ మధోక్ చండీఘర్‌లో విమర్శించారు.

బ్యాంకుల జాతీయకరణపై దేశంలోని ప్రజాతంత్ర శక్తులలో కలిగిన ఉత్సాహాన్ని నీళ్లుగార్చి, దాని ప్రాధాన్యతను తగ్గించేందుకు గుత్తవర్గాలూ, వారి ప్రతినిధులూ ఈ చర్య తీసుకోవటంపై దురుద్దేశాలను ఆపాదిస్తున్నారు.

పైన చెప్పిన ముగ్గురిలో ఒకరు కాంగ్రెసులోని అభివృద్ధి నిరోధక ముఠా సిండికేటుకు ప్రతినిధి. ఒకరు స్వతంత్రపార్టీకి సిద్ధాంతకర్త. మూడవవారు జనసంఘం నాయకులు.

దేశంలో ఈ మూడు శక్తులు పెనవేసుకుని పనిచేస్తున్నాయనే విషయం అందరికీ తెలిసిందే.

వారి ప్రచారానికి ఒక నీతి సూత్రంగాని, నిజాయితీగాని వున్నట్లు తోచదు. ఇంతకాలమూ బ్యాంకులపై ఆధిపత్యం వహించే కొద్దిమంది కుబేరులే పెరిగి పెద్దవారై, దేశ ఆర్థిక వ్యవస్థనంతా ఛిన్నా భిన్నంచేసి దుస్థితికి లోనుచేస్తే పల్లెత్తు వారిని విమర్శించలేదు. కాంగ్రెసు అధికార సుస్థిరతకై ప్రాకులాట, బ్యాంకుల జాతీయకరణకు లక్ష్యమంటున్నారు. బ్యాంకుల జాతీయకరణే కాంగ్రెసులో తీవ్ర సంక్షోభానికీ, విభిన్నశక్తుల మధ్య విభజనకూ దారి తీసిన విషయం వారికి తెలియకనా? ఈ నాడు రాష్ట్రపతి ఎన్నికలో సునాయాసంగా ఓటుమికి గురి కావలసిన సిండికేట్ అభ్యర్థి శ్రీ సంజీవరెడ్డిని గెలిపించాలనే తాపత్రయం శ్రీ రాజగోపాలాచారికీ, వారి పార్టీకి ఎందుకు కలిగిందో సెలవిస్తారా? వాస్తవంగా కాంగ్రెసు అధికారాన్ని సుస్థిరం చేసేందుకు దోహదం చేస్తున్నది వీరేగదా?

తిమ్మిని బొమ్మినిచేసి నమ్మించటంలో అందె వేసిన దెయ్యి శ్రీ రాజగోపాలాచారి.

అయితే ఇక్కడ వామపక్ష ప్రజాతంత్ర శక్తులొక విషయం గమనించవలసి వుంది.

ప్రతీప శక్తులు చేస్తున్న ఈ దుష్ట ప్రచారానికి వంత పాడే పని చేయటంమాత్రం సమయోచిత మనిపించుకోదు. బ్యాంకుల జాతీయకరణను అప్రతిష్టపాలు చేయాలనే ప్రయత్నాలకు తోడ్పడటం అవివేకమే ఔతుంది.

తీసుకున్న ఈ ప్రాథమిక చర్యను మరింత ముందుకు తీసుకు పోవటంలో కృషి, ప్రజా సమీకరణ అవసరమే. కాని కొందరు ఏ కారణంతో చేస్తున్నారో మేము చెప్పలేంగాని ఈ విషయంలో ఇరుక్కుంటున్నారు.

దేశంలోని 14 పెద్ద బ్యాంకులను మాత్రం స్వాధీనపరచుకొనడం జాతీయకరణ కాదనీ, "ఇందిరీకరణ" అనీ ప్రభుత్వచర్య రాజకీయోద్దేశాలతో కూడు కున్నదనీ, పెట్టుబడిదారుల స్థితిని పటిష్ఠం చేయటానికే కాంగ్రెసుప్రభుత్వం బ్యాంకులను జాతీయం చేసిందనీ యస్. యస్. పి. నాయకులు శ్రీ రాజ్ నారాయణ్ వ్యాఖ్యానించటం బాధ్యతతో కూడిన పనిగాదు. ఇలాంటి వ్యాఖ్యానాలు చేసి అభివృద్ధి నిరోధకవర్గాలకు సహాయపడే బాధ్యతా రహితమైన పనిచేయనందుకూ, వాగాడంబరాలతో ఈ సాము గరిడీలు చేయనందుకూ కమ్యూనిస్టుపార్టీని విమర్శించారు - శ్రీ జార్జి ఫెర్నాండెజ్.

ఇంతకాలం ఊగిసలాటలోవున్న పి ఎస్.పి శ్రీ సంజీవరెడ్డికి వోటు చేయరాదని స్పష్టం చేయటం, బి. కె. డి. తమ రెండవ వోటు గిరికి వేయమని ఆదేశించటం, కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు శ్రీ అర్జున్ అరోరా గిరికి తాను వోటు చేయటమేగాక తమ పార్టీలోని ఇతరులనుగూడా అందుకు సమీకరిస్తానని చెప్పటంగాని సంతోషకరమైన వార్తలు. సిండికేట్ అభ్యర్థి ఓటుమికి అభ్యుదయ శక్తులను సమీకరించటం, బ్యాంకుల జాతీయకరణను ప్రతిఘటించజూచే శక్తులను ఎదుర్కోవటం తమ కర్తవ్యంగా వామపక్షపార్టీలు గుర్తించటం అత్యవసరమని మనవి చేస్తున్నాం.

విజయనగరంలో నాటకపోటీలు

విజయనగరం, ఆగస్టు 12

శ్రీ విజయరామ నాటక కళాసమితివారు వందవ నాటకోత్సవ సందర్భంలో నాటిక నాటకములు పోటీలు రాబోవు నవంబరు 22 నుండి 25 వరకు నాలుగు దినములు నిర్వహించుటకు నిశ్చయించబడినది.

కళా పరిషత్తు అధ్యక్షులు శ్రీ అప్పసాని అప్పన్నదొర అధ్యక్షతన కార్యవర్గం సమావేశమై ప్రవేశపత్రములు ఆగస్టు 31 వరకు స్వీకరించుటకు తీర్మానించబడినది.

వివరములకు శ్రీ వి. అచ్యుతరావు, శ్రీ విజయరామ నాటక కళా పరిషత్తు, మెయిన్ రోడ్డు, విజయనగరము.2 అను చిరునామాకు వ్రాసి తెలుసుకొన వచ్చును.

దివి తాలూకా వాల్లపతరగతి ఉద్యోగుల సంఘ సమావేశం

అవనిగడ్డ, ఆగస్టు 12

కృష్ణా జిల్లా దివి తాలూకా వ్రతు తన్ల వతరగతి ఉద్యోగుల సర్వసభ్య సమావేశం అవనిగడ్డలో ఇటీవల జరిగింది. జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ వి. భాస్కరరావు రాష్ట్ర కార్యవర్గ నిర్ణయాలను వివరించారు.

శ్రీ అబ్దుల్ సుబాన్ అధ్యక్షులుగానూ, ఎం. యస్. ప్రకాశరావు ఉపాధ్యక్షులుగానూ, శ్రీ పి. జి. రంగారావు కార్యదర్శిగానూ, శ్రీ ఎం. గజపతిరావు సహాయ కార్యదర్శిగానూ శ్రీ అబ్దుల్ జేగ్ కోశాధికారిగానూ కమిటీ ఎన్నికైనది.

భూతనఖాబ్యాంకు ఉద్యోగుల దుస్థితి

—వినుకొండలో

[విశాలాంధ్ర విలేకరి]

వినుకొండ, ఆగస్టు 11

గుంటూరుజిల్లా వినుకొండ బ్రాంచి తనఖా బ్యాంకు ఉద్యోగులు రెండు నెలలుగా జీతాలులేక అప్పు పుట్టక యమయాతనలు పడుతున్నారు. వగూన్న ప్రజలవద్ద నుండి వాపోతదని జూన్ నెల జీతాలు మినహాయించుకున్నారని తెలుస్తోంది. జూలై నెల జీతాలు యింతవరకు యివ్వని పాపాన పోలేదు

యివ్వడ పే బిల్లు రికిష్టరు ప్రకారం ప్రతి నెల 10 వ తేదీన యిస్తారట ప్రతి బ్యాంకులలో నెల మొదటి తేదీనే యిస్తారని తెలుస్తూంది. ప్రతి సంవత్సరం సెక్యూరిటీ డిపాజిట్స్ యిచ్చేవడి ఉద్యోగులకు యింత వరకు యివ్వలేదు. స్పెషలాఫీసరు. వెకేషన్ దండాలు అనుగుమున్నారని విశ్వసనీయంగా తెలుస్తూంది. అసలు దండాలు యివ్వలేదనే వుద్దేశ్యంతో యింతవరకు జీతాలు యివ్వకుండా తొక్కి పెట్టినట్లు కూడా తెలియవచ్చింది.

పోనీ. టి ఏ. అయినా యిస్తారేమో నంటే అనిశ్చిత యివ్వటంలేదు. ఒక వేళ యిచ్చినా 5 6 నెలలవి ఒక్కసారి యిస్తున్నారు. ఈ సంవత్సరం వర్షాలు వచ్చుటచేత నందున ఉద్యోగులకు యివ్వవలసిన క్యాష్ బ్రైజు కేంద్రమామి తనఖా నుంచి వచ్చినను యింతవరకు యివ్వకపోవటం. దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వడన్న చందంగా వున్నది.

సమ్మె చేసేందుకై ఉద్యోగుల సన్నాహం

న్యాయంగా ఉద్యోగులకు యివ్వవలసిన కాంపెన్‌సేటరీ అలవెన్సు ఎన్ని మెమోరాండములు సమర్పించినప్పటికీ స్పెషలాఫీసరు భారము చేయటంలేదని యావన్మంది ఉద్యోగస్తులూ, సూపర్ వైజర్లు గుమాస్తాలు, జనానులతో సహా వారి కుటుంబాలు విరాతో అప్పులు పుట్టక, వస్తువులు మలమల మాడుటకు పై అధికారుల కారణ భూతులై నందున కొద్ది రోజులలో సమ్మె చేయుటకు ఉద్యోగస్తులు సన్నాహాలు చేయుచున్నారు.

అసలు ఈ బ్యాంకుల అప్పుకొరకు దరఖాస్తు పెట్టితే 6 నెలలకు కూడా అప్పు మంజూరు చేయని పరిస్థితులున్నవంటే ఎంత దౌర్భాగ్య పరిస్థితికోసమన్నదో పై అధికారులు గ్రహించవలెను. పైగా బాండు రిజిస్టరు చేసినందుకు ప్రతిదరఖాస్తు దాయిపై వద్దకు. 2 లు వసూలు చేస్తున్నారని ఉద్యోగస్తులే చెప్పుకుంటున్నారు.

ఉద్యోగులకు ఒక కాల పరిమితి అంటూ లేదు. ఒక్కొక్క రోజు రాత్రులందు 12 గంటల వరకు పనిచేస్తూవుంటారు. యింతవాకిలేసినను రెండు నెలలుకూడా జీతాలు లేక పరాయి ఊళ్ళ నుంచి కూటుబ ఎలతో వచ్చి సరమతమై అప్పులపాలు కావలసి వస్తోంది. మేనేజరు, స్పెకటరీ వారి జీతాలు సక్రమంగా ప్రతి నెల తీసుకుంటూ ఉద్యోగస్తులను నానా హింసలుపాలు గావించుట ఖండి యెంతైనా అక్రమము, అన్యాయమనియు. ఇటువంటి పరిస్థితులలో ఉద్యోగులు సమ్మె చేయుటకు పై అధికారుల ఆక్రమ పద్ధతుల వల్ల నెట్టబడుతున్నారు. అందువలన వెంటనే పై పరిస్థితులను విచారించి అటు ఉద్యోగులకు, యిటు రైతులకు సక్రమంగా అప్పులు యిచ్చునట్లుగా చేయవలసిన అవసరం పై అధికారుల కెంతయినా వుంది.

కౌడిపల్లి సబ్‌ఇన్‌స్పెక్టర్ దౌర్జన్యాలు

శ్రీ విఠల్‌రెడ్డి ఖండన

హైదరాబాద్, ఆగస్టు 11

మెదక్‌జిల్లా నర్సాపూర్ తాలూకాలోని కౌడిపల్లి పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీరామచంద్రరావు దౌర్జన్య దర్యలను, అక్రమాలను జిల్లా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ విఠల్ రెడ్డి తీవ్రముగా విమర్శించారు.

కౌడిపల్లిలో ఈ నెల 8 వ తేదీ ఉదయం 8 గ లకు శ్రీమతి నాగమ్మ (15 సంవత్సరాలు) ను 307 వ సెక్షన్ క్రింద అరెస్టు చేశారని, బెయిల్ యివ్వటానికి అవకాశమున్న కేసే అయినప్పటికి జామీనుపై వదలటానికి సబ్ ఇన్‌స్పెక్టర్ నిరాకరించారన్నారు.

అలా నిరాకరించటమేకాకుండా, జామీనుపై విడుదలచేయవలసిందిగా కోరినవారిపై కూడా కేసు బనాయించాలనే ఉద్దేశ్యంతో వెంటనే సర్కిల్ - ఇన్‌స్పెక్టరుని పిలుచుకవచ్చారు సర్కిల్‌ఇన్‌స్పెక్టరుముందు దాదాపు 500 మంది గ్రామీణ ప్రజలు గుమిగూడి సబ్-ఇన్‌స్పెక్టరు యొక్క దుర్యోధనాలను సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు తెలియచేయగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి నాగమ్మను వెంటనే విడుదల చేశారు.

పై విషయము సబ్‌ఇన్‌స్పెక్టరు దౌర్జన్యాలను, అక్రమాలను, డి ఎస్.పి. వచ్చి తనిఖీ చేసి సర్కిల్ ఇన్‌స్పెక్టరును పూర్తి రిపోర్టు పంపవలసిందిగా కోరారు. సబ్ ఇన్‌స్పెక్టర్ పై తక్షణమే తగు చర్యలు తీసుకొనగలనని డి. యస్.పి. గారు గ్రామప్రజలకు వాగ్దానం చేశారని, శ్రీ విఠల్ రెడ్డి ప్రకటిస్తున్నారు.

కలపర్రువద్ద పాలవ్యాన్‌కు ప్రమాదం

డ్రైవరుతోసహా ముగ్గురి మృతి

ఏలూరు, ఆగస్టు 12

హనుమాన్ జంక్షన్ నుండి పాలు సేకరించుకొని విజయవాడకు గురై ముగ్గురు మరణించారు.

ఈ దుర్ఘటన శనివారం రాత్రి ఏలూరు - విజయవాడ రోడ్డుమీదనున్న కలపర్రుగ్రామం వద్ద జరిగింది.

అతి వేగంగా వెళ్ళుతున్న వ్యాన్, రోడ్డు మీద ప్రక్కనేవున్న లంబాడీ గుడిసెలోనికి దూసుకు వెళ్ళి, గుడిసెలను హర్పివేయడంతో పాటు, నిద్రించుచున్న ఇద్దరు లంబాడీ స్త్రీలనూ తీసింది

వ్యాన్ డ్రైవర్ కూడా అక్కడికక్కడే మరణించినట్లు, మరికొంతమందికి గాయాలు తగిలినట్లు తెలుస్తున్నది.

ఏలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యం. వి. ప్రభాకరరావు ప్రమాద ప్రదేశానికి వెళ్ళి దర్యాప్తు జరుపుతున్నారు. (వి. వి.)

రు. 1 లక్ష అప్పుకై దుమ్ములపేట మత్స్య పారిశ్రామికుల విజ్ఞప్తి

కాకినాడ, ఆగస్టు 12

కాకినాడ తాలూకా దుమ్ములపేట ఫిషర్‌మెన్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు శ్రీ హెన్నెస్, కమిషనరు ఫిషరీస్ మంత్రి శ్రీ ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పలనాయుడును స్థానిక ట్రావెలర్స్ బంగాళాలో కలుసుకొని మార్చి 31 వ తేదీన జరిగిన అగ్నిప్రమాదంలో తమ ఇండ్లు 400 వందలు కాలిపోయాయనీ, తెలియజేస్తూ మెమోరాండంను యిచ్చారు

మొత్తం రు. 1 లక్ష విలువలేని నైలాన్ వలలు కాలిపోగా, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ రు. 22 వేలు విలువ కట్టారని కలెక్టరుకు తెలియచేసినట్లు మెమోరాండంలో పేర్కొన్నారు.

ఈ రోజువరకు ప్రభుత్వం ఆ రు. 22 వేలయినా యివ్వలేదని. తుఫాను మూలంగా నష్టపడి పనులుచేసే స్థితిలేక సమ్మెలతో అలమటిస్తున్నామని రు. 1 లక్ష అప్పు రూపంలో పొసైడికి లిచ్చి ఆదుకోవాలని కోరారు.

ఫిషరీస్‌శాఖ వారు ఈ రోజువరకు ఏమీ సహాయం చేయలేదు. ఈ మత్స్య పారిశ్రామికుల జీవనోపాధికిగాను ప్రభుత్వం వెంటనే నైలాన్‌నూలు సప్లయి చేయాలని శ్రీ హెన్నెస్ కోరారు. ఆ విషయం అలోచిస్తామని మంత్రి సమాధాన మిచ్చారు.

పత్రికలను జాతీయం చేసే తలంపు లేదు

రాజ్యసభలో మంత్రి శ్రీ గుజ్రాల్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11

వార్తాపత్రికలను జాతీయం చేసే వుద్దేశం ప్రభుత్వానికిలేదని కేంద్ర సమాచార, ప్రసారశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ప్రెస్ కౌన్సిల్ సవరణ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, పత్రికా స్వాతంత్ర్యానికి ప్రభుత్వం కట్టుబడి వున్నదని చెప్పారు.

పత్రికా స్వాతంత్ర్యం అన్నది రాష్ట్రాంగంలో పొందుపరచబడినది. పత్రికా స్వాతంత్ర్యం లేకుండా పార్లమెంటరీ ప్రజాస్వామ్యమే వుండజాలదని శ్రీ గుజ్రాల్ చెప్పారు.

సాంకేతిక పరిణామాలవలన వార్తా పత్రికల విస్తారణ చాలా వ్యయంతోకూడుకున్నదని అయినంది "ధనం సంచులు" వార్తాపత్రికలపై యాజమాన్యం చేస్తున్నాయని అన్నారు. దానితో పత్రికా స్వాతంత్ర్యం, పత్రికల యజమానుల స్వాతంత్ర్యం అన్నది రెండింటి అర్థం ఒకటేనని కొందరు యాపిస్తున్నారని చెప్పారు.

14 వాణిజ్య బ్యాంకుల జాతీయకరణను ప్రస్తావిస్తూ, ప్రజలకు సాంఘిక న్యాయం కలిగించే దర్యా అది అని శ్రీ గుజ్రాల్ చెప్పారు. అయితే ఆ దర్యా కొందరు మిత్రులను కలవరపరిచింది. ఆ దర్యను సంపాదకులు వ్యతిరేకిస్తే ఆ దుకు ప్రభుత్వం అభ్యంతరం చెప్పదని. అయితే సంపాదకులు ప్రభుత్వ అభిప్రాయాన్ని పట్టించుకోవాలని చెప్పారు.

ప్రజాస్వామ్యం ప్రమాదంలో వున్నదన్న వాదనను ఆయన ఖండించారు. "దానిని ఒక రైతెన్నుగా పురుయోగించుకున్న స్వార్థపరులకు మాత్రమే ప్రజాస్వామ్యం ప్రమాదంలో వుంది" అని చెప్పారు.

జనసంఘ్, స్వతంత్ర పార్టీలకు సవాల్

ప్రధానమంత్రి నియంత అనాస్తున్నారని నిందిస్తున్న స్వతంత్రపార్టీ, జనసంఘాలు ధైర్యముంటే ప్రజలచేతనుకోడితిపాన్లు మంటు ఆమోదించిన బ్యాంకుల జాతీయకరణ బిల్లును ఆమోద ముద్రవేయవలసిందని రాష్ట్రపతికి విజ్ఞప్తి చేసిన ఈసమస్యల దర్య పార్లమెంటరీ ప్రజాస్వామ్యమౌతుందా అన్న అభ్యర్థనాన్ని శ్రీ గుజ్రాల్ వ్యతిరేకించారు.

బ్యాంకుల జాతీయకరణ సమస్యపైఎన్నికలలో విజయ వలసిందిగా స్వతంత్ర, జన సంఘపక్షులను శ్రీ గుజ్రాల్ సవాల్‌చేశారు వారు దేశమంతా తిరిగి ప్రజల వద్దకు వెళ్ళి ప్రజలు బ్యాంకుల జాతీయాన్ని ఆమోదిస్తున్నారో లేదో చూడమనండి అని అన్నారు.

ప్రభుత్వం కమ్యూనిస్టు ప్రభుత్వంగా మారిపోతుందన్న విమర్శను ప్రస్తావిస్తూ, బ్యాంకుల జాతీయకరణ దర్యను కమ్యూనిస్టులు బలపరిస్తే అందుకు వారిని ప్రభుత్వం నిందించబోదని శ్రీ గుజ్రాల్ చెప్పారు.

ప్రభుత్వ అధ్యర్థనుకే మంత్రి విధానం పై విమర్శను ప్రస్తావిస్తూ. ఎవరమైన వివరణ గురించి అయినా ప్రెస్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేసుకొనే వ్వేత్త వార్తాపత్రికలకు కలదన్నారు.

దేశంలోని కొన్ని వార్తాపత్రికలపై విదేశీ ప్రభావం వున్నందుకు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ప్రజా స్వామ్యానికి ప్రమాదమన్నారు.

ఈ విషయాన్ని ఆర్థిక మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నదని. దేశ రాజకీయ జీవితం, పత్రికలపై విదేశీ ప్రభావాన్ని హోం మంత్రిత్వ శాఖకూడా అధ్యయనం చేస్తున్నదని తెలిపారు.

బిల్లుపై సాధారణ చర్చను సభ పూర్తి చేసింది. ప్రెస్‌కౌన్సిల్ అధ్యక్షుని పదవీకాలాన్ని 1971 మార్చి 31 వరకూ పొడిగిస్తూ రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్సు స్థానే ఈ బిల్లు ప్రవేశపెట్టబడింది.

తిరుపతిలో మరొక బాలికోన్నత పాఠశాల

తిరుపతి, ఆగస్టు 12

తిరుపతి దేవస్థానం విద్యార్థినులకు ప్రత్యేకంగా శ్రీ పద్మావతి గరర్లు హైస్కూలు నొకదాని, ప్రారంభించినది, ప్రస్తుతం శ్రీ వెంకటేశ్వర వున్నత పాఠశాలయందున్న 400 మంది విద్యార్థినులకు యీ స్కూలుదు కేటాయించాడు.

తిరుపతి దేవస్థానం ఆస్థాన పండితులు

తిరుపతి, ఆగస్టు 12

తిరుపతి దేవస్థానం ఏడుమంది విద్వాంసులను దేవస్థానం ఆస్థాన విద్వాంసులుగా మూడు సంవత్సరాల కాలంపాటు నియమించింది.

శ్రీమతి యం. యస్. సుబ్బలక్ష్మి, శ్రీయుతులు వీణస్వామివిళ్ళే (నాదస్వరం) యం. బాలమురళీకృష్ణ, ఈమని శంకరశాస్త్రి, మంచాల వెంకటేశ్వరరావు శ్రీమతి శ్రీ రంగం గోపాలరత్నం, శ్రీ యం. మునిరామయ్య ఎంపికయినారు

శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం గానం చేసినందువలన వచ్చిన రాయితీ రు 69 666 దేవస్థానమునకు శ్రీమతి సుబ్బలక్ష్మి యిచ్చివేశారు.

డెల్టా ప్రాంతంలో వరికి తెగుళ్ళు తాకిడి

డెల్టా రైతు సంఘ అర్గనైజరు ప్రకటన

విజయవాడ, ఆగస్టు 12

మే నెలలో సంభవించిన తుఫాను వల్ల డెల్టాలో ఐదు లక్షల ఎకరాలలో దాళ్వాపంట పాడై పోయింది. ఈ తుఫాను విషపరిణామాలు తిరిగి సారవా సాగు పైర్లపై ప్రతిబింబించాయి. డెల్టా చరిత్రలో ఎన్నడూ ఎరుగని చెడు వాతావరణం సారవా పరిపైర్లపై తుఫానువల్ల వ్యాపించిందని గన్నవరం, కైకలూరు, గుడివాడ, బందరు, తాలూకాల్లో యిటీవల పర్యటించిన ఆంధ్రప్రదేశ్ డెల్టా రైతు సంఘ అర్గనైజరు శ్రీ యలమంచిలి భాస్కరరావు తెలియజేస్తున్నారు.

పుట్టుకలోనే సారవా నారుమళ్ళు పుడుగునకి కొనలు తెల్లగా యెండుతూ వర్ణంగా మారిపోయాయి. ఇదివరలో నారుమళ్ళు పడుగు పొక్కిన వోట్లు మడిలో అక్కడక్కడా పడుగుకు పోయేవి. కొన్ని నారుమళ్ళకు తెగుళ్ళు తగిలినా ఎండిన మొక్కలైన పుడుగు మందులు అల్లితే త్రిప్పుకునేవి. ఈ సంవత్సరం తుఫాను వల్ల పైర్లకు చెడు వాతావరణం వ్యాపించి డెల్టా అన్ని ప్రాంతాల్లోను తెగులు పడని నారుమడి లేకుండా పోయింది.

రైతులు సస్యరక్షణాధికార్లకు కూడా ఏ రకం తెగులైనది నిర్ధారణ చేయలేక పోయారు. ఎన్ని రకాల మందులు అల్లినా తెగులు త్వరగా నివారణ కాలేదు. ఈతెగులు వల్ల నారు సగానికి సగం ఎరికికాకుండా పోయింది.

ఒకసారి మడిలో నారుకు తెగులు తగిలి త్రిప్పు కొనినతరువాత తిరిగి అదే నారును నాటితే ఇదివరలో అనుభవాన్ని బట్టి అట్టి పొలానికి తెగులు అవరించేదిగాదు. ఈ సంవత్సరం నాటిన తమువరి పర్యవసాన మీదనే పైర్లకు తెగుళ్ళు తగిలి దుబ్బులేక అగిపోయింది. పైదు యావత్తు తగుంలాగ తెల్లబడి పోయింది. కొన్ని ప్రాంతాల్లో నాట్లువేసిన వెంటనే నారు త్రిప్పుకొని ఎర్రమూన తిమగకముందే ఎర్రమూన తెల్లగా మారిపోయింది. అట్టి పొలాలలో తిరిగి నాటువేయవలసి వచ్చింది. ఈ పరిణామం డెల్టా గత 113 సంవత్సరాల చరిత్రలో క్రొత్తది-నిసర్గమైనది

అంతేగాదు. గతంలో డెల్టాలో కొంత మేర సాగుమడులలో మాత్రమే తెగుళ్ళు వ్యాపించేవి. లేత పొలాలకు మాత్రమే తెగుళ్ళు తగిలేవి. ఈ సంవత్సరం పుడుగు పొలాలకు ముందు. లేత పొలాలకు వెనుక తెగుళ్ళు తగిలినవి. డెల్టా అన్ని ప్రాంతాలలోనూ పరిపైర్లకు ఇంచుమించు ఒకేసారిగాని వరుసగాగాని లేత, పుడుగు పైర్లకు తెగుళ్ళు తగిలినవి.

ఇప్పుడు డెల్టా అంతా 12 లక్షల ఎకరాలకు నాటిన నాటినుండి సస్యమూనతరిగి కర్ర చిల్లదారే దశనుండి పైదు చివరనుండి పట్టు భాగం వరకు తెల్లగా ఎండి కొంకి తిరిగి పోయింది.

తెగులు నివారణలో సస్య రక్షణాధికారుల వైఫల్యం

డెల్టాలో పరిపైర్లకు తెగులు తగిలికొనకుండా మాడిపోతూ వుంటే రైతులను ఏమిచేయాలో తోచకపోయేది. ఈ సందర్భంలో సస్య రక్షణాధికారులు చాలా ఆలస్యంగా రంగంలోనికి దిగారు. అసలు ఈ తెగులు ఏమిటో ఏ పురుగు మందు అల్లితే ఈ తెగులు నివారిస్తుందో సస్యరక్షణాధికార్లకు అర్థం కాలేదు వారు ఒకటి తమువరి మరొక పుడుగు మందులు అల్లుమని రైతులకు ఇచ్చిన సలహాలవల్లనే నష్టమవుతున్నది.

దీనికి ఎన్ని రకాల మందులు అల్లమని రైతులకు సలహాలిచ్చినా రైతులు వీరి సలహాలను పాటించినా, తెగులు మాత్రం త్వరగా నివారణకాలేదు

డెల్టా ఎదకొంచు అతల ఎకరాలలోను తెగులు ఇంచుమించు ఒకేసారి వ్యాపించడం దుస్థితి వారికి తోచిన పురుగులుమందులు పొరిగొట్టర్ల ద్వారా అల్లే ప్రయత్నంచేస్తే డెల్టాలోని మొత్తం పైర్లపై ఒకేసారి తక్షణ పురుగు మందులు అల్లకానం కలగేది అలాగాక వారికి తోచిన మామూలు స్ప్రేయింగు.

ఎవరు స్ప్రేయర్లతో పురుగుమందులు అల్లించే ఎర్పాట్లు చేశారని అధికారులుంతా ప్రచారం చేసిన డెల్టాలో నాలుగవవంతు పొలాలకు పైగా పురుగు మందులు అల్లుట సాధ్యపడ లేదు.

పైర్లకు తెగుళ్ళకు తోడు పుడుగు పనలు లోపించి ముంపు తోడైనది. వరి పెరిగి చేసి దుబ్బుకట్టే తరుణంలో ముంపు తెగుళ్ళ తెయ్య వ్యాపించుటచే ఈ సంవత్సరం వరి పంట కృష్ణా డెల్టాలో సగానికి సగం తగ్గిపోవచ్చును.

ముంపు తెగుళ్ళ నివారణ ఈ రెండు సమస్యలను సకాలంలో సత్వరం పరిష్కరించకపోతే కృష్ణాడెల్టాలో ఆర్థికంగా ఇది పరలో సాధించిన పురోభివృద్ధి వాడి దారి ద్రయం. నిరుద్యోగం పెరిగే లక్షణాలు స్పష్టంగా కానవచ్చుచున్నవి.

భూస్వామి ఆక్రమణలోని బంజరు పేదల కివ్వాలి

కావలి తాలూకా జువ్వలదిన్నె నిరుపేదల ఆందోళన

కావలి, ఆగస్టు 12

నెల్లూరుజిల్లా, కావలితాలూకా జువ్వల దిన్నె గ్రామం మజరావడ్డిపాలెం గ్రామహరిజనులు, వడ్డెకులస్తులు 20 సంవత్సరాలుగా సాగుచేస్తున్న ఎలాంటి అక్షేపణ లేని వివిధ సర్వే నెంబర్లుగల 319 ఎకరాల 60 సెంట్ల భూమిని నిరుపేదల కందనియకుండా దేయాలనే కుట్రతో 600 ఎకరాల భూమిగల పందిగుంట భూస్వామి గ్రామ కరణంతో లాబూచిపడి అన్ని విధాలా బెదిరిస్తూ పేదల్ని హింసిస్తూ గత 8 సంవత్సరాలుగా భూమిని తన స్వాధీనంలో వుంచుకొన్నాడు.

పైగా పేదలను అనేక కేసుల్లో యిరికించి బాధపెట్టాడు. భూస్వామి, గ్రామకరణం నా వైపున్నారు. మీరేమి చేయలేరని బెదిరిస్తున్నాడు. పైగా పోరంబోకులోనున్న బాటవెట్టిన కూడా కొట్టుకొని తన స్వాధీనం చేసుకున్నాడు.

ఈ పై విషయాలన్నింటి గురించి 1967 సంవత్సరమునుండి తాసిల్దారు, తాలూకా రెవిన్యూ అధికారులకు అర్జీలు పెట్టాము. భూస్వామి, గ్రామకరణం సంతకాలు స్వయంగా చెప్పుకొనుట నా వైపున్నారు. మీరేమి చేయలేరని బెదిరిస్తున్నాడు. పైగా పోరంబోకులోనున్న బాటవెట్టిన కూడా కొట్టుకొని తన స్వాధీనం చేసుకున్నాడు.

ఈ పై విషయాలన్నింటి గురించి 1967 సంవత్సరమునుండి తాసిల్దారు, తాలూకా రెవిన్యూ అధికారులకు అర్జీలు పెట్టి ప్రయత్నం చేయగా నిరుపేదలకు అందేటట్లు చేస్తూరని నమ్మాడు. పై భూస్వామి స్వాధీనంలోనున్న భూమిని తొలగించి పేదలకు యివ్వాలని మరొ పెట్టుకొన్న విన్నపాలు కనుపించవు. చెబితేనాని మందు శరంలు తిరిగినట్లుగా, చెప్పుకుండి పనులే వి. చెప్పకుండి మామూలేలన్నట్లు వున్నది. పేద పాలెపుల్లా తాలూకా అధికారులు పంపుకొన్న అర్జీల గతి ఏమైనదీ తెలియదు.

ఇకనైనా జిల్లా తాలూకా రెవిన్యూ అధికారులు తప్పక కలుగజేసుకొని భూస్వామి స్వాధీనం లో నున్న భూమిని తొలగించి పేదలకు సాగు కివ్వాలని ప్రభుత్వ పోరంబోకులలో పేదలకు కట్టిన చెట్లు కుదించి బహిరంగ విచారణ జరిపి పర్యవేక్షించాలని పేదలకు న్యాయం కలుగ జేయాలని భూస్వామి పొన్న శాంతి రామచంద్రారెడ్డి బారిపండి బారి అక్రమ మార్గాల నుండి రక్షణ కలుగ చేయాలని అర్థించినట్లు గ్రామ వెలుపల వద్దే పాలెం పేదల ఆందోళన చేస్తున్నారు

తిరువూరు జూనియర్ కాలేజి త్వరలో ప్రారంభం

తిరువూరు, ఆగస్టు 12

తిరువూరు జూనియర్ కళాశాల త్వరలో ప్రారంభింపబడనున్నది. ఇంటర్ మీడియేట్ మొదటి సంవత్సరం కొత్తగా చేపడతారు. తమ తమ దరఖాస్తులను పంపుకొనవలెను. దరఖాస్తు ఫారములు తిరువూరు జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులవద్ద పొంది పూర్తిచేసి తిరిగి పై వారికి పంపవలసినదిగా కళాశాల కమిటి వారు తెలియపరచుచున్నారు. (వి. వి.)

సరిహద్దు గాంధికి ఐక్యంగా స్వాగతం

విదేశాంగ మంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 11

అక్టోబర్ ప్రారంభంలో భారతదేశంలో పర్యటించేందుకు వస్తున్న సరిహద్దు గాంధి ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌కు ఐక్యంగా స్వాగతం యివ్వవలసిందిగా మేము లోక్‌సభలో విదేశాంగమంత్రి శ్రీ దినేష్‌సింగ్ విజ్ఞప్తి చేశాము.

శ్రీ యం. యల్. సోంధి, మరికొంతమంది, సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ గఫార్‌ఖాన్ భారతదేశం వచ

ప్రగతిశీల ఉద్యమానికి ప్రజల అండదండలు

విజయవాడ సభలో శ్రీ రాజేశ్వర్రావు పిలుపు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఆగస్టు 11

"దేశంలో గత 15 సంవత్సరాలుగా వున్న స్తబ్ధత ఇక కొనసాగదు. అభ్యుదయ శక్తులు సమీకృతమై దేశాన్ని ముందుకు తీసుకుపోతాయి. ఈ మహోద్యమానికి ప్రజలంతా తమ సహకారాన్ని అందించాలి" అని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ రాజేశ్వరరావు నేడిక్కడ ఉద్ఘాటించారు.

రాష్ట్రపతి ఎన్నికను గురించిప్రస్తావిస్తూ గిరి గెలిస్తే అభ్యుదయశక్తులకు ఎక్కువసహాయంచేస్తారు. కాంగ్రెసులో 3వవంతు మంది శ్రీ గిరికి ఓటుచేస్తే గిరి తప్పక గెలిచే అవకాశం ఉందని శ్రీ రాజేశ్వరరావు తెలిపారు.

విజయవాడ న్యూ యిండియా హోటల్ సెంటర్‌లోజరిగిన ఈ బహిరంగ సభకు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దలగాని వెంకటరత్నం అధ్యక్షత వహించారు.

శ్రీ రాజేశ్వరరావు ప్రసంగాన్ని కొనసాగిస్తూ "దేశంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితికి పరిష్కారం మార్గాన్ని ప్రజలంతా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. 15 సంవత్సరాలుగా ప్రజలకో ఒకరకం అలసత్వం ఏర్పడిందనీ, ఇప్పుడు దేశంలో పెద్దపెద్ద మార్పులు రాబోతున్నాయని ఆయన చెప్పారు.

బ్యాంకుల జాతీయాన్ని గురించి వివరిస్తూ ప్రధాని నాయకత్వంలోని అంశాలు ఎలాగూ అమలు జరుపబడవనే ధీమాతో ఎ.ఐ.సి.సి. ఆమోదించిందనీ, ధీమాతో ఆ సందర్భంగా, ఇందిరా గాంధీని ఇరుకున పెట్టవచ్చనీ, ప్రజల శక్తి కన్నవానికి కాంగ్రెసులోని అభివృద్ధి నిరోధకవర్గం తలదించనీ అయితే బ్యాంకుల జాతీయాన్ని నిజంగా ప్రధాని అమలు జరపటంలో తిరిగి నిండికెళ్తు గాభరా జరుగ్గేరిందనీ శ్రీ రాజేశ్వరరావు చెప్పారు.

బ్యాంకుల జాతీయంవల్ల గుత్తపెట్టుబడిదారీ కుటుంబాలకు తప్ప సామాన్య ప్రజానీకం చిన్న తరహా వ్యాపారస్తులు, పారిశ్రామిక వేత్తలు ఏమాత్రం నష్టంలేదని పైగా ప్రయోజనకరమని చెప్పారు.

అగుత్త వర్గాల కొమ్ముకాసే కాంగ్రెసులోని అభివృద్ధి నిరోధక వర్గాలు, జనసంఘ్ స్వతంత్రపార్టీలు మాత్రం వ్యతిరేకించాయి అన్నారు.

శ్రీమతి గాంధీ ఎ.ఐ.సి.సి.కి పంపిన నోటులో పేర్కొన్న ఎల్లో భూస్వాములు అన్నులపై సీలింగ్‌లోపాటు ఎట్టణాల్లో అన్నులపై కూడా సీలింగ్ పేర్కొనబడిందనీ వీటిని సక్రమంగా అమలుపర్చాలనీ, ప్రజలు ఆందోళనపర్చేటట్టు చేస్తారని ఆయన అన్నారు.

దేశాభివృద్ధికి అవసరమైన ఎరువుల అమలుకు సిద్ధుల సేకరణకు ప్రజలపై నన్నుడు వేయటం మార్గం కానీ, దొంగడబ్బును, గుత్తపెట్టుబడిదారీ కుటుంబాల డబ్బును అందుకు వినియోగించాలని, అందుకు బ్యాంకుల జాతీయకరణ అవసరమని కమ్యూనిస్టుపార్టీ ఏనాటినుంచో పోరాడుతున్నది. కమ్యూనిస్టులూ ఎంతోకాలంనుండీఏంచేసినా ప్రజలసంక్షేమే చేసింది అనియెంతేమీద చెయ్యి వేసుకుని చెప్పగలం. తీనాడు ఎవరు ఏమంటి నప్పటికీనా నత్తికలు అందర్నీ కమ్యూనిస్టు జాబితాలో చేరుస్తున్నారు. ఇందిరాగాంధీ వర్గాన్ని కమ్యూనిస్టు అంటున్నారు. వారు కమ్యూనిస్టులుకాదు. ఇవాళ కాంగ్రెసు ఒకటిగా ఉండలేదు రెండు ముక్కలౌతుంది. ఇందిరాగాంధివర్గం దేశాన్ని వెనక్కు తీసుకుపోయే వర్గాన్ని ప్రతిబింబించేది. వారితోబాటు ఈ మహోద్యమంలో పెద్దక కమ్యూనిస్టు, మార్క్సిస్టు పార్టీలతోపాటు డి.ఎం.కె, ఎస్, ఎస్, ఎస్, డి.ఎ. ఎస్.పి, లు తదితర ప్రతిపక్షాలు కలుస్తున్నాయి. ఈమహోద్యమంలో ధేదాలు సమసిపోతాయి. అందరూ దాని వెనక నిలవాల్సింది అని శ్రీ రాజేశ్వరరావు ఉద్వేగంతో హృద్యాలాల మధ్య చెప్పారు.

ప్రస్తుతం దేశంలో కోటీశ్వరులకు వ్యతిరేకంగా జరిగే ఈ మహోద్యమంలో పాల్గొనాల్సిందిగా ప్రజల కమ్యూనిస్టులకు శ్రీ రాజేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

జనసంఘ్ స్వతంత్రపార్టీలు మరొకటి తాము కాంగ్రెసులో చేరుతామని బయట ఎవరనుండా ఉండేందుకే దేశముఖ్‌ను నిలబెట్టారు. గిరికి 2 47,741 వస్తాయని, కాంగ్రెసులోని 4 లక్షల 53 వేలలోను మూడవవంతు చీలితే గిరి గెలుస్తాడనీ శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

జనసంఘ్ స్వతంత్రులలోనూ కొన్ని ఓట్లు చీలే అవకాశం వుందని ఆయన అన్నారు.

ఇది 1948 కాదు

నక్సలైట్లపేరు పెట్టి ప్రభుత్వం గావిస్తున్న దమననీతిని ఖండిస్తూ ఇది 1948 కాదు అనాటి ఎడ్డతులు అవలంబిస్తే మేంనమ్మేం. నక్సలైట్ల మార్గాన్ని మేం అంగీకరించం. అయితే వారిని అరెస్టుచేసి ఎక్కడికో తీసుకపోయి కాల్చి చంపే ఎత్తులను మాత్రం ఎదుర్కొంటాం అని శ్రీ రాజేశ్వరరావు ఉద్ఘాటించారు.

వ్యామోహాన్ని బంజల్లు పోరాటం అనుసరిస్తున్న పద్ధతి సరైనదేనా? కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలైన రాగిరెడ్డి అనుచరులపై కూడా ప్రభుత్వం నక్సలైట్లముద్ర వేసేందుకు ప్రయత్నిస్తోందని తెలిపారు.

నక్సలైట్లు తప్పుచేస్తే వారి ప్రయాణం జీవితవధ్య అరెస్టు చేసిన 24 గంటలలో కోర్టుముందు హాజరు పరచాలి. అంతేకాని ఈ విధమైన పద్ధతులు పోకిరే తరి ప్రజాస్వామ్యం ఎలాఅవుతుంది అని శ్రీ రాజేశ్వరరావు పాలిగా ప్రశ్నించారు.

కమ్యూనిస్టులలో చీలిక తెచ్చిపోయాయి, ప్రకటించారు.

ఏమైనా చెయ్యవచ్చని నగటి కలలు కనేవారి నుద్దేశిస్తూ "మాలో మాకు పేచీలున్నా ఇవాళ సమస్యలలో అంతరం ఒకటైతే విలువిస్తాం," అన్నారాయన.

తెలంగాణా పరిస్థితి

శ్రీ రాజేశ్వరరావు ఒక ప్రశ్నకు సమాధానం చెప్తూ తెలంగాణాలో ప్రస్తుతం ప్రధాన్యనందరెడ్డి అవలంబిస్తున్న పోరీను విధానాలవల్ల ప్రయోజనమేమీ లేదని ముఖ్యమంత్రి దిగిపోయి రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేయటం ద్వారానే తెలంగాణా ప్రజల మనసులో మార్పు తేవచ్చునని అన్నారు.

ఆంధ్ర ప్రాంతంలోని ఇతర రాష్ట్రాలలో తంగామోడటం అలవాటైందని వారు స్వంత రాష్ట్రం పట్టణాలను అభివృద్ధిపర్చేందుకు పూనుకోవాలనీ శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

పట్టణ కమ్యూనిస్టు సమితి నాయకులు శ్రీ ఆంజనేయులు సభాధ్యక్షులలో స్వాగతం చెప్తూ సభ ప్రాముఖ్యతను వివరించారు.

1200 క్వింటాళ్ళ ఆహారధాన్యాల స్వాధీనం

నిఘాశాఖ అధికారులచే

హైదరాబాద్, ఆగస్టు 11

గతవారంలో నిఘాశాఖ అధికారులు రమారమి 15 వేల రూపాయల విలువగల 1200 క్వింటాళ్ళఆహారధాన్యాలను స్వాధీనం చేసుకున్నారు.

ఆహార ధాన్యాలను అక్రమంగా రవాణా చేస్తున్న 24 మందిని అరెస్టుచేశారు.

గత శుక్రవారం నిఘాశాఖ అధికారులు పశ్చిమగోదావరిజిల్లాలోని కలకపాడు గ్రామం వద్ద ఏరేశ్వరం, నరసీపట్నం రోడ్డుపై 86 బస్తాల బియ్యాన్ని తీసుకువెళ్ళుతున్న ఒకలారీని ఎట్టుకున్నారనినిఘాశాఖ మానేరం ఇందేంటు శ్రీ గుమానాదరావు తెలియజేశారు

అదేరోజు విజయవాడ - విశాఖపట్టణం హైవేపై 8 మంది 12 మంది అక్రమ రవాణాదారులను అరెస్టుచేసి, వారి వద్దనుండి 8 వేల విలువగల 66 క్వింటాళ్ళ గారి జారీచేయబడినవని పత్రికా ప్రకటనలో తెలిపారు.

శ్రీ వి.వి. గిరికి భారత రిపబ్లికన్ పార్టీ మద్దతు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

రాష్ట్రపతి ఎన్నికలలో శ్రీ వి. వి. గిరికి ఓటు చేయాలని భారత రిపబ్లికన్‌పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం నేడు నిర్ణయించింది.

రాష్ట్రపతి ఎన్నికలలో ఓటు చేసే విషయంపై పార్టీ సభ్యులకు అదేశంగానే పరిగా జారీచేయబడదని పత్రికా ప్రకటనలో తెలిపారు.

శరావతి నుండి విద్యుత్ లైను

హైదరాబాదు, ఆగస్టు 11

మైసూరులోని శరావతి నుండి ఆంధ్రప్రదేశ్‌కు 220 కిలోవాట్ల విద్యుత్ సరఫరా లైనును ఈ సంవత్సరం నవంబరు మాసాంతానికి వేస్తారని భావింపబడుతున్నది.

ఈ విద్యుత్ సరఫరాకు చెల్లించవలసిన టారిఫ్ గురించి వెస్టర్నాంధ్ర మధ్య నాటికి ఇరురాష్ట్రాలు కుదిరి నిర్ణయం చేస్తాయి.

సాధ్యమైనంత త్వరగా విద్యుత్ లైను నిర్మాణం గురించి, విద్యుత్ సబ్ స్టేషన్లను హంపీలో ఆంధ్ర ప్రదేశ్ నిర్మించడం గురించి ఆంధ్ర, మైసూర్ ప్రభుత్వాలు, ఇరు రాష్ట్రాల విద్యుత్ బోర్డులు పూర్తి అంగీకారానికి వచ్చాయని ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్శక్తి బోర్డు చైర్మన్ శ్రీ వి. నరసింహం పేర్కొన్నారు. ఆయన బెంగుళూరునుండి తిరిగి వస్తున్న తరుణంలో ఈ విషయం వెల్లడించారు.

మైసూరు రాష్ట్రంలోని హెచ్ వి ఆంధ్రప్రదేశ్‌లోని మనిరాబాద్ ఉప విద్యుత్ లైను సర్వాణాలు పూర్తయినట్లయితే ఇరువైపుల రాష్ట్రాల విద్యుత్శక్తి బోర్డుల చైర్మన్‌ల సమావేశానికి శ్రీ నరసింహం వోటరైనారు. తత్ఫలితంగా ప్రధానాంశాలకు విద్యుత్ అవసరాలను అనుసరించి పర్చించవచ్చునని ఇరువురూ అభిప్రాయపడినట్లు ఆయా రాష్ట్రాలు అంతరాయం వేగాయి తెలిపారు

పట్టాలు తప్పిన రైలు బండి

హైదరాబాదు, ఆగస్టు 11

ఒంగోలు తిరుపతి పగడ, మధ్య గోదావరిలో కాకినాడ పట్టణానికి సమీపంలో నేడు 12.30 గంటలకు ఒక రైలు పట్టాలు తప్పింది. దీనితో మధ్య రైల్వే అంతరాయం ఏర్పడింది.

ప్రపంచ బ్యాంకు ప్రతినిధి వర్గం రావల్‌పిండి రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 11

పాకిస్తాన్ పారిశ్రామికాభివృద్ధిని పరిశీలించే నిమిత్తం ప్రపంచ బ్యాంకు ప్రతినిధి బృందం నేడు రావల్‌పిండి చేరుకున్నదని పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

పాకిస్తాన్‌లో ప్రత్యేకించి తూర్పు పాకిస్తాన్‌లో చేస్తున్న సహాయ మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను గురించి వీరు కొన్ని సలహాలు ఇవ్వగలమని ప్రతినిధివర్గం నాయకులు తెలియజేశారు

నాల్గవ ప్రణాళికలో కొన్ని సర్దుబాట్లు

శ్రీ వెంకటరామన్ వివరణ

మద్రాసు, ఆగస్టు 11

దేవత ఆర్థిక కమిషన్ సిఫారసులను సవరించి నాల్గవ ప్రణాళికలో సర్దుబాటు చేయటం అవసరం కనుక ప్రణాళిక సంఘం సభ్యులు శ్రీ ఆర్. వెంకట రామన్ పేర్కొన్నారు ఎత్తిచూపారు.

పంచ్ పత్రికా సంపాదకుడు రాజీనామా

న్యూఢిల్లీ, ఆగస్టు 11

ప్రముఖ ఆంగ్ల వారపత్రిక పంచ్ సంపాదకుడు శ్రీ ఆర్. కె. కరంజియా తన పదవికి రాజీనామా చేశారు.

ఏప్రిల్‌లోపు ఆదాయపు పన్ను

బ్యాంకుల జాతీయకరణ చట్టం ప్రకారం ఆర్థికమంత్రి ఆదాయపు పన్ను ఏప్రిల్‌లోపు వసూలు చేస్తారు.

భారత విద్యార్థులకు బహుమతులు

రాయల్ కామన్‌వెల్త్ వ్యాసరచన పోటీలో

రాయల్‌కామన్‌వెల్త్‌సొసైటి 1968-69 నిర్వహించిన వ్యాసరచన పోటీలో ఇద్దరు భారతీయ విద్యార్థులు బహుమతులు లభించాయి.

వ్యాసరచన పోటీవివరాలను లండన్‌లో ప్రకటించారు.

14-19 సంవత్సరాల వయస్సుగల వారికి ఏర్పాటు చేయబడిన పోటీలో బెంగుళూరులోని కేంద్ర పాఠశాలకు చెందిన శ్రీ వి. భట్టాచార్యా కు, సర్ అల్బిన్ బ్రాంచ్ మహబూబ్ ఉత్తర ప్రదేశ్, లార్డ్‌కాని సంస్థ వారకుడు చెందిన తేంద్ర కుమార్‌కు "మెమ్మరేబిల్ థింగ్ టు మెమోరియల్" బహుమతి లభించాయి

బహుమతులను ఎక్కడకు ఢిల్లీ లో లండన్‌లోనూ. కామన్‌వెల్త్ దేశాలకు చెందిన దాదాపు 300 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు

కృష్ణలంకలో ఆదివారంనాడు లారీక్రిందపడి నలిగిపోయిన అయిదేళ్ళ పసివాడు

సంజీవరెడ్డికి ఓటుచేయడానికి కాంగ్రెస్ ఎం.పి. శశిభూషణ్ ప్రాతికూల్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 11

రాష్ట్రపతిపదవికి ఆగస్టు16న జరిగే ఎన్నికలో శ్రీ సంజీవ రెడ్డికి ఓటు చేయకుండా వుండటానికి అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతూ, కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు శ్రీ శశి భూషణ్ కాంగ్రెస్ అధ్యక్షునికి నేడొక లేఖ వ్రాశారు.

మతరహిత లౌకికతత్వమూ, ప్రజాస్వామ్యమునట్ల తనకుగల విశ్వాసం శ్రీ సంజీవరెడ్డికి ఓటు చేయడానికి అడ్డుగా నిలిచాయని శ్రీ శశిభూషణ్ అన్నారు

రాష్ట్రపతి ఎన్నిక రేపే సమీపిస్తున్నందున, ఆ ఉన్నత పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థుల అవకాశాల గురించి నేడిక్కడి తీవ్రంగా సమాలోచనలు ప్రారంభమైనవి.

పార్లమెంటు లాబీలో, శ్రీయుతులు సంజీవరెడ్డి, వి. వి. గిరి, మొరార్జీ అభ్యర్థి శ్రీ రేక్ మండల్ అవకాశాలగురించి ఆసక్తిదాయకమైన చర్చలు జరుగుతున్నవి.

కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు శ్రీ అర్జున్ అరోరా శ్రీ వి. వి. గిరికి బహిరంగ మద్దతును ప్రకటించడం మరింత కలకలానికి కారణమైంది. తమ అంతరాత్మ ఆదేశాల ప్రకారం ఓటుచేయడానికి అనుమతించవలసిందిగా కోరుతూ కొందరు కాంగ్రెస్ పార్లమెంట సభ్యులు కాంగ్రెస్ అధ్యక్షునికి ప్రాయ తలపెట్టినట్లు నేడిక్కడ కొన్ని వార్తలు బయలుదేరాయి

శ్రీ గిరి ఎన్నికం ప్రధానాన్ని వివరిస్తూ కాంగ్రెస్ పార్లమెంటరీవారి అపీలు పేరట్ల నేడు గావించిన రెండవ ప్రకటనపై పార్టీ ఉపనాయకులలో ఒకరైన శ్రీ కృష్ణమేనన్ మిశ్రా సంతకం చేయకోవడం ప్రత్యేకించి గమనార్హం, నేడే ప్రకటనపై సంతకాలు చేసినవారు సీనియర్ డిప్యూటీ లీడర్ శ్రీ విశ్రామిశ్రా. కార్యదర్శులు-శ్రీయుతులు ఎస్. డి. మిశ్రా, కిరాణీ దేశముఖ్ వి. శంకరానంద్.

శ్రీ సంజీవరెడ్డిని బలపరుస్తూ నలుగురు కాంగ్రెసు రాజ్యసభ సభ్యులు - శ్రీ అబిద్ అలీ, మహమ్మద్ ఇషాక్, షేరఖాన్, చౌదరినేతోపాటు ప్రకటనచేశారు.

శ్రీ విజలింగప్ప శాసన సభ్యులకు, పార్లమెంటు సభ్యులకు పంపిన లేఖలో శ్రీ సంజీవరెడ్డిని "జాతీయ అభ్యర్థి"గా పేర్కొనడాన్ని విమర్శిస్తూ పార్లమెంటులోని కమ్యూనిస్టు సభ్యులు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, శ్రీ ఎస్. ఎ. డెంగే, మార్క్సిస్టు పార్టీ సభ్యులు శ్రీయుతులు జ్యోతిర్మయ బసు, ఆనందన నంబూదిరిపాడ్ నేడొక సంయుక్త ప్రకటన చేశారు.

ప్రస్తుతం పూర్తిగా ఏకాకి అయిన కాంగ్రెస్ అభ్యర్థిని రేపు దూరంతో భ్రమింపచేయడం పూర్తిగా అసమంజసమైనదని వారు పేర్కొన్నారు.

శ్రీ గిరి అభ్యర్థిత్వాన్ని బలపరచిన శ్రీ అర్జున్ అరోరాను అభినందిస్తూ ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఎ.ఐ.సి.సి. సభ్యుడు శ్రీ మణిరాం కాంచన్ ఒక ప్రకటన చేశారు.

మాస్కోలో వాణిజ్య చర్చలు ప్రారంభం

మాస్కో, ఆగస్టు 11

దీర్ఘకాలిక వాణిజ్య ఒప్పందంపై భారత్ సోవియట్‌ల మధ్య నేడు మాస్కోలో చర్చలు ప్రారంభమయ్యాయి. 1970 లో ముగిసే ఒప్పందం స్థానాన్ని కొత్తగా కుదుర్చుకునే ఈ ఒప్పందం అమలులోకి వస్తుంది.

నేడు ప్రారంభమైన చర్చలు సాంకేతిక, వరితిలా స్వభావం గలవి. న్యూఢిల్లీలో ఈ చర్చలు తిరిగి కొనసాగుతాయి. ఢిల్లీ చర్చలు అనంతరం ఒప్పందంపై సంతకాలు జరుగుతాయి

గత 5 సంవత్సరాలలో ఇరుదేశాలమధ్య వాణిజ్యం రెండింతలుగా పెరిగింది. ప్రస్తుతం రెండుదేశాలమధ్యరోజుకు 10 లక్షలరూపాయల విలువగల వాణిజ్యం జరుగుతున్నది.

ఇరుదేశాలు పరస్పరమతిచేసుకోగల వస్తువులలో గణనీయమైన మార్పు సంభవించిన ఎడ్డట్టా కొత్త ఒప్పందంలో కొన్ని మార్పులు జరుగవచ్చునని అనుకొంటున్నారు.

భారత రాయబారి

తిరువనంతపురం, ఆగస్టు 11

ప్రస్తుతం కాశనసభ మందు వున్న భూసంస్కరణల చట్టాన్ని రేపే నెరికన్ కమిటీకి పంపి సాధ్యమైనంత త్వరలో దాని అనుమతి పొందవలసిందిగా కేరళ మార్క్సిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ ఎ కె గోపాలన్ అధికార ఎడమపైపు పక్ష సంఘటనకు విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయ దారులకు ఎక్కువ ప్రయోజనం కల్గిస్తుంది రాష్ట్ర భూ సంస్కరణల (సవరణ) బిల్లును అప్రతిహతంగా ఎక్కువ ప్రాధాన్యతను యివ్వాలని యీరోజు సమావేశంలో శ్రీ గోపాలన్ అన్నారు. బిల్లును త్వరగా అమోదించేందుకు పక్ష సంఘటన సభ్యులు పార్టీలన్నీ కూడా పనిచేయాలని అన్నారు. ప్రజల అభ్యర్థనలను చేసిన వాగ్దానాలలో ఇదీ ఒకటి. మిక్స్ మెన్ ఎంప్లాయిమెంట్ బిల్లుతోపాటు సమగ్రమైన బిల్లును పూర్తిచేయటానికి దారితీసే సంస్కరణల బిల్లు ముందుకుపోయినదని ఆయన అన్నారు.

సభలో రెవిన్యూ మంత్రి శ్రీ కె. ఆర్. గౌరి ప్రసంగిస్తూ, బిల్లును పరిష్కరించేందుకు గానూ, బిల్లు త్వరగా పెట్టాలని దారాళత్వకరతో వున్నామని అన్నారు బిల్లును రేపే ప్రవేశ పెట్టేందుకు అనుమతి కోరి మార్క్సిస్టు పార్టీ లెఫ్టినందున, చూస్తూ బిల్లు అమోదించేస్తుందని ఆమె అన్నారు. కేరళ తెలియచేసిన అభ్యంతరాలు ఎంత సమంజసమైనవో పరిశీలించటంలో కూడా ఆసక్తి కలిగిందట. అభ్యంతరాలు కలవని తెలుగుదేశం మీరు మీరు జాగ్రత్తలోసే బిల్లు ఆమోదించేటట్లు చేయటానికి కేంద్ర ప్రభుత్వం ఉద్దేశ్యం ఎట్టి గడలను కమ్యూనిస్టుపార్టీ సమర్థించబడుతున్నదని మరొకసారి అరోరా పేర్కొన్నారు

కేరళ భూసంస్కరణల బిల్లు ఆమోదానికై విజ్ఞప్తి

విజయంపట్ల శ్రీగిరివిశ్వాసం

బోపాల్, ఆగస్టు 11

రాష్ట్రపతి ఎన్నికలో తనకు విజయం సిద్ధిస్తుందనే విశ్వాసంతో నున్నానని, రాష్ట్రపతి ఎన్నికకు పోటీచేస్తున్న శ్రీవి.వి గిరి నేడిక్కడ అన్నారు.

ఆలాంటి విశ్వాసం లేకపోతే ప్రచారం చేయవలసిన కూడా సాధ్యంకాదని చెప్పారు.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సంజీవరెడ్డి విజయానికి అంతటా అనుకూలంగా ఉన్నప్పటికీ తాను విజయం పొందుతానని అన్నారు.

అంతరాత్మ సందేశానికి ప్రకారం ఓటు చేస్తారని ఆశిస్తున్నాను. సభ్యులు ఆదేశాలను జారీ చేయవలసిన కాంగ్రెసుపార్టీ నాయకులను ఆయన కోరారు.

తాను యింతవరకు ఒక్క కాంగ్రెసు సభ్యుని వద్దకుకూడా వెళ్ళలేదు. ఓట్లను అర్థించలేదని చెప్పారు.

తన ప్రచారంవల్ల కాంగ్రెసుపార్లమెంటరీ పార్టీ ఆర్థిక పేరట్ల తనను విమర్శించారని ఆయన తెలిపారు.

ఉపరాష్ట్రపతిగా ఉన్నవ్యక్తి అధ్యక్షుడిగా రాష్ట్రపతి కావటానికి తాను సిద్ధమౌతాడని చెప్పలేదు ఆ ఉన్నత పదవికి తాను పోటీపడినట్లు ఉపరాష్ట్రపతి పదవికైనా ఎన్నుకోవలసినదనే అభిప్రాయం కొంతమంది ప్రజలలో ఉన్నమాట వాస్తవం అని ఆయన తెలిపారు

ఇంజనీరింగ్ వస్తువులఎగుమతిలో పెరుగుదల

కలకత్తా, ఆగస్టు 11

గత సంవత్సరం ఎన్నో సంవత్సరం ఇంజనీరింగు వస్తువుల ఎగుమతి పెరిగింది.

గత సంవత్సరం రు. 23.59 కోట్ల విలువ గల ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతి అయినవి. ఈ సంవత్సరం రు 28.77 కోట్ల విలువగల ఎగుమతులు జరిగినట్లు శ్రీ ఎ ఎస్ వాడియా ప్రకటించారు.

1967-68 నాటికి రు 110 కోట్ల విలువగల వస్తువుల్ని పంపించాలనే లక్ష్యం [illegible] 48 శాతం [illegible] 28 శాతం [illegible] శ్రీ వాడియా అన్నారు.

రాష్ట్రపతి ఎన్నిక ఫలితంపై దేశ భవిష్యత్

కృష్ణమేనన్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 11

రాష్ట్రపతి ఎన్నిక వలితంపై దేశ భవిష్యత్ ఆధారపడివున్నదని మాజీ రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్ ఎం. పి. నేడిక్కడ ఒక బహిరంగ సభలో చెప్పారు.

కాంగ్రెస్ విచ్ఛిన్నమైతే దేశం విచ్ఛిన్నమౌతుందనే సిద్ధాంతం హీనమైన పాసిజమని అన్నాడు. కాంగ్రెసుకు పూర్వమూ దేశం వుంది. కాంగ్రెస్ అనంతరం కూడా వుంటుంది అని స్పష్టీకరించారు.

నేడు బ్యాంకుల జాతీయ కరణను వ్యతిరేకంగా గోంపేస్తున్నవారు, బ్రిటిష్ పాలనలో భారత దేశాన్నికి అభివృద్ధివ్వడానికి వ్యతిరేకించినవారేనని చెప్పారు.

ఈ సభలో ఇంకా శ్రీ భూపేష్‌గుప్తా (కమ్యూ) శ్రీ పి. రామమూర్తి (మార్క్సిస్టు) డాక్టర్ జైన తండ్రి ప్రసంగించారు.

అస్సాం శాసనసభ స్పీకర్‌పట్ల అవిశ్వాసం

ప్రతిపక్ష సభ్యుల నోటీసు

షిల్లాంగ్, ఆగస్టు 11

అస్సాం శాసనసభకు చెందిన 25 మంది ప్రతిపక్ష శాసనసభ్యులు స్పీకర్ పట్ల తమ అవిశ్వాసాన్ని తెలియజేస్తూ ఒక నోటీసును స్పీకర్ శ్రీ మహాంతా దాసకు అందజేశారు

శాసనసభా కార్యక్రమాలను నిర్వహించటంలో స్పీకర్ పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారని నోటీసులో వారు తెలియజేశారు.

విద్యాలయాలప్రక్కన మద్యపానదుకాణాలు హర్షణీయంకాదు

రాష్ట్రాలకు కేంద్రంసలహా

న్యూఢిల్లీ, ఆగస్టు 12

విద్యాలయాల సమీపంలో మద్యపాన దుకాణాలు తెరవడాన్ని అనుమతి ఇవ్వరాదని రాష్ట్రప్రభుత్వాలకు కేంద్ర ప్రభుత్వం సలహా యిస్తుందని నేడిక్కడ లోకసభలో కార్యశాఖా మంత్రి శ్రీ గోవిందమీనన్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

విద్యాలయాల సమీపంలో మద్యపాన దుకాణాలు తెరవడాన్ని అనుమతి ఇవ్వరాదని అయితే ఈ అంశం రాష్ట్ర ప్రభుత్వాలు సంబంధించినది రాష్ట్ర ప్రభుత్వాలపై మరో విధాన్ని చుట్టలేము అని ఆయన అన్నారు.

అమెరికాలో గోధుమ పంటు పండించే విస్తీర్ణం తగ్గింపు

వాషింగ్టన్, ఆగస్టు 11

1970 సంవత్సరంగా గోధుమ పండించేటటువంటి విస్తీర్ణాన్ని 450 లక్షల ఎకరాలకుతగ్గించాలని అమెరికా ప్రభుత్వం ప్రకటించింది. అనుమతి పొందినవారికి ఇలా ప్రయత్నాలలో యీ పద్ధతి ఒకటి

గత సంవత్సరం ఎందుకన్న ఇది 12 శాతం తక్కువ. గోధుమ పండించే తగ్గింపు విస్తీర్ణం తగ్గించటం మరో యిదే మొదటి సారి 1967 లో 680 లక్షల ఎకరాలలో గోధుమ పండించారు.

ఈ రోజుకి సంవత్సరాలుగా అమెరికా గోధుమ పండించే రాష్ట్రాలు తగ్గుముఖం పట్టినట్లు ఎంచి పరిస్థితిని అగ్గించే కార్యక్రమాన్ని ప్రారంభించారు

అనుకొన్న ప్రకారం కొయ్యా అల్యూమినియం ఫ్యాక్టరీ

రాజ్య సభలో మంత్రిహామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 12

కొయ్యా అల్యూమినియం కర్మాగారాన్ని అనుకున్న ప్రకారం 1972-73 సంవత్సరంలో ప్రారంభించాలని ప్రభుత్వం అడుగుగా వుందని పెట్రోలియం రసాయనాల స్టేట్‌మంత్రి శ్రీ జగన్నాథరావు నేడు రాజ్యసభలో చెప్పారు.

ఈ కర్మాగారానికి పూర్తి సహకారం చేస్తున్నది.

శ్రీ ఎ బి కుంకర్తి ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ పశ్చిమ బంగపశ్చిమ ప్రదేశ్ చివరవరకు ప్రయోజేటు రంగంలోవున్న అల్యూమినియం ప్రాజెక్టును విస్తరించడానికి ప్రభుత్వం అంగీకరించనదని అన్నారు.

మహారాష్ట్రలోని కొయినానదద కట్టించే ఫ్యాక్టరీకి, మధ్య ప్రదేశ్ లో కోర్బాపట్ట ప్రభుత్వరంగంలో నిర్మించే అల్యూమినియం ఫ్యాక్టరీకి పశ్చిమ ప్రదేశ్‌లో 100 కోట్ల రూపాయలు కేటాయించామని అయన చెప్పారు.

కొయినా కర్మాగారానికి ఎంత ఖర్చు అయ్యేది భారత అల్యూమినియం కంపెనీ, హిందుస్థాన్ సంస్థలమధ్య సంప్రతింపులు జరిపిన అనంతరంనిర్ణయించబడుతుందని అన్నారు.

గ్యాంగ్ కూలీల కుటుంబాలకు నష్టపరిహారం

రైల్వే మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 12

గూడ్స్ రైలు ప్రమాద సమయం వలన హైదరాబాద్ వద్ద చనిపోయిన 12 మంది గ్యాంగ్ కూలీల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించటం జరుగుతుందని నేడు రాజ్యసభలో రైల్వేశాఖ స్టేట్ మంత్రి శ్రీ నరేంద్ర మోహన్ తెలియచేశారు.

రైలు ప్రమాదంలో చనిపోయినవారు సాంకేతికంగా ఎవరిలో లేకపోయినప్పటికీ, ఈ విషయం సానుకూల దృష్టితో చూడటం జరుగదని, చనిపోయిన గ్యాంగ్ కూలీలపై ఆధారపడి జీవించేవారికి ఉద్యోగాలు కల్పించే విషయం కూడా పరిశీలిస్తామని శ్రీ మోహన్ అన్నారు.

గూడ్స్‌రైలు వెనుక భాగాన రైలు ఇంజన్ వున్నదని పొరపాటుగా వెనకటుకు కూడా లేదని శ్రీ మోహన్ తెలియచేశారు.

ఇటువంటి బోల్టు హెడ్ రైళ్లు ఏర్పాటు చేసే విషయమై పరిశీలిస్తామని శ్రీ కె ఆంధ్ర శేఖర్ (ఎ.ఎస్.ఎస్.) కి మంత్రి హామీ నివ్వగా మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ కొత్త దూరాలకు ఇంజన్‌ను వెనుక భాగాన వుంచటం అనుమతిస్తామని అన్నారు.

న్యాయవిచారణకు తిరస్కృతి

హైదరాబాద్ - సికింద్రాబాదుల మధ్య అనేకం 12మంది గ్యాంగ్ కూలీలు గూడ్స్ రైలుక్రిందపడి మరణించటంపై న్యాయ విచారణ జరిపించేయడం రైల్వేశాఖ మంత్రి శ్రీ రామ్ సుభాగ్‌సింగ్ నేడు లోకసభలో తిరస్కరించారు.

ఈ సంఘటనపై సీనియర్ రైల్వే అధికారుల విచారణకు ఆదేశించటం జరిగింది. మరణించిన వారికి రు. 500, గాయపడిన వారికి రు. 200 ఎక్స్‌గ్రేషియా యివ్వటం జరుగుతుందని యిదివరకే నిష్పక్షపాతం చూపించటం జరుగుతుందని శ్రీ సింగ్ వెల్లడించారు.

ఇలా వారికి చెల్లించే పిఎల్ యివ్వండి లేదనే తెలియకుండా మంత్రి అన్నారు. పిఎల్ విషయం ఎంతవరకు మాత్రం తెలియచేస్తుందని ఛాన్సిలర్ వ

100 పట్టణాలు, స్థావరాలపై వియత్నాంగ్ మెరుపు దాడి

సైగాన్, ఆగస్టు 12

గత రాత్రి దక్షిణ వియత్నాం వ్యాపితంగా 91 నగరాలలోనూ సైనిక శిబిరాలమీద వియత్కాంగ్ దళాలు మెరుపు దాడి చేసి కాల్పులు జరిపాయి.

సైగాన్, హ్యూ, దానాంగ్‌ల మీదగూడా కాల్పులు జరిగాయని అమెరికా ప్రతినిధి ఒకరు చెప్పారు.

జూన్ 6 తరువాత దేశవ్యాపిత ఎగ్రెసివ్ దాడులంటివాడి జరుగలేదని అన్నారు.

క్వాంగ్‌త్రి తదితర రాష్ట్రాలలో పోరాటం ఉధృతంగా సాగుతున్నది అని ఆయన అన్నారు.

పోర్టుపూన ఈశిష్టు-ఇజ్రాయిల్ మధ్య శత్రుత్వపు కాల్పులు జరిగాయనీ ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఇజ్రాయిల్ దళాల దాడిని త్రిప్పి కొట్టామని అన్నారు.

లెబనాన్‌పై ఇజ్రాయిల్ విమాన దాడి

బెర్‌అవీన్, ఆగస్టు 11

లెబనాన్ భూభాగంలోని హెర్‌మన్ పర్వత పాదపుల్లో వున్న అరబ్ గెరిల్లాల స్థావరాలపై ఇజ్రాయిల్ విమానాలు దాడిచేశాయని సైనిక ప్రతినిధి ఒకరు తెలిపారు.

లెబనాన్‌లోని అరబ్ గెరిల్లాలపై ప్రారంభించిన దాడిలో యిది మొదటిదని ఈ దాడి 30 నిమిషాలపాటు జరిగిందని ఆ ప్రతినిధి తెలిపారు.

లెబనాన్‌నుండి విద్రోహ కార్యకలాపాలు ఉధృతం అయ్యాయని ఆరోపిస్తూ వారి దుర్యత్నాలను అరికట్టడానికి యీ దాడి చేశామని ఆయన అన్నారు.

ఈజిప్టు - ఇజ్రాయిల్ మధ్య కాల్పులు

ఈ రోజు ఉదయం సూయజ్ కాలువ

కాశ్మీర్‌లో గడియారాల ఫ్యాక్టరీ

కేంద్రం నిర్ణయం

మద్రాసు, ఆగస్టు 11

కాశ్మీర్‌లో రు. 5 కోట్ల ఖర్చుతో చేతి గడియాల ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వం తలపెట్టింది. దీనికి అవసరమయ్యే యంత్రపరికరాలను ఎన్నికచేసే నిమిత్తం హెచ్.యం.టి. ప్రతినిధులు టోక్యోకు వెళ్లినట్లు బెంగుళూరులోని హెచ్ యం. టి. అధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. పటేల్ నేడు యిక్కడ అన్నారు.

హెచ్. యం టి. కర్మాగారం ఈ సంవత్సరం చేతిగడియారములలో సహా రు. 15 కోట్ల విలువగల యితర వస్తువులను ఉత్పత్తి చేసిందని అన్నారు. గత సంవత్సరం ఈ కర్మాగారం రు. 14 కోట్లు విలువగల ఉత్పత్తులను సాధించింది. 1969 మార్చి మాసాంతానికి రు. 5 లక్షల విలువగల వాచీలు ఉత్పత్తి అయినాయని శ్రీ పటేల్ చెప్పారు.

శ్రీలంకకు పనికివచ్చే సుత్తత, నూతన్ అనే చేతిగడియారాలను తయారు చేశామనీ, గత డిసెంబరునెలలో పుదుచ్చేరికొరకు తేదీలను తెలిపే వాచీల తయారీని ప్రారంభించామనీ అన్నాడు.

వాచీలకు అవసరమయ్యే ఓడిభాగాలలో 16 శాతం దిగుమతి చేసుకుంటున్నామనీ మిగతా వస్తువులన్నీ స్థానికంగా తయారైనవేనని శ్రీ పటేల్ వివరించాడు.

1971 నాటికి ఆటోమేటిక్ వాచీలు

1971 సెప్టెంబరు నాటికి తేదీలు, వారం పేరులోనహా మాపెట్టే ఆటోమేటిక్ వాచీలను తయారు చేసుగలమని, ప్రభుత్వం తగిన విదేశ మారకాన్ని మంజూరుచేస్తే అది సాధ్యమని ఆయన అన్నారు.

ప్రతిరోజు 1500 వాచీలు తయారౌతున్నాయి 5000 వాచీలు కావాలని ఆర్డర్లు వస్తున్నాయి అని ఆయన చెప్పారు.

దేశ ఆర్థిక వ్యవస్థ పునర్వ్యవస్థీకరణకు నూతన అవకాశం

బ్యాంకుల జాతీయంవల్ల లభించిందని శ్రీసుబ్రహ్మణ్యం

మద్రాసు, ఆగస్టు 12

కొద్దిమంది వ్యక్తుల ప్రయోజనానికి బదులుగా సమాజ బహుళ ప్రయోజనం దృష్ట్యా దేశ ఆర్థిక వ్యవస్థ పునర్వ్యవస్థీకరణకు నూతన అవకాశాన్ని బ్యాంకుల జాతీయకరణ చేశారుందని తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ అన్నారు.

బ్యాంకుల జాతీయకరణను బలపరుస్తూ ఉత్తర మద్రాసు కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేసిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

దురదృష్టవశాత్తు ఈ వర్షంలోని యోగ్యతలను పరిశీలిస్తున్న సమయంలోనే కేంద్ర మంత్రి వర్గం నుంచి శ్రీ మురార్జీ నిష్క్రమణ. రాష్ట్రపతి ఎన్నికలాంటి విషయ స్వరూపాన్ని సమస్యలను ప్రధానమైన సమస్యతో తొడిస్తున్నారని ఆయన అన్నారు. దీని కారణంగా బ్యాంకుల జాతీయకరణ అనుకూలుడు కూడ వివర్గుడుగా మారారని అన్నాడు

బ్యాంకులపై సామాజిక అజమాయిషీ వైఫల్యం జెందితే బ్యాంకులను జాతీయంచేయడానికి ఎ.ఐ.సి.సి. సమావేశంలో శ్రీ మురార్జీ కూడ ఆ గీకరించారు సామాజిక అజమాయిషీ జరుగుతుందా లేదా వైఫల్యం జెందుతుందా అనే విషయం ఆసక్తికరంగా ఉన్నందున బ్యాంకులను జాతీయం చేయడం జరిగిందని ఆయన తెలిపాడు.

పార్లమెంటు సమావేశం జరగబోతుండగా దారిచేసిన రాష్ట్రపతి ఆర్డినెన్సును ఆయను సమర్థించాడు.

బ్యాంకు దివాలాదిర్ల విధ్వంసం చెదిరిపోతుందని కొంతమంది తీసుకవస్తున్న వాదనను వ్యతిరేకిస్తూ జాతీయం అయిన బ్యాంకులు యావత్తు జాతికి చెందినవి గనుక అందుకు అన్యాయం జరిగిందని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నాడు.

ఇంతవరకు బ్యాంకులలోని డిపాజిటర్ల డబ్బును బ్యాంకులపై పెత్తనం చెస్తున్నవారు తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడానికి వినియోగించుకున్నారు. ఇప్పటివరకు అనుసరించిన రుణ విధానము వలన ధనికులు మరింత గొదనికులు కాగలిగారు అనిచెప్పారు.

మధ్యతరగతి, క్రింది వర్గాలలో నిరాశ, నిస్పృహలను పెంపొందింప జేయడమంటే కమ్యూనిజానికి తగిన ప్రాతిపదిక యేర్పరచడమే అవుతుంది. అందుచే బ్యాంకుల జాతీయకరణనువ్యతిరేకిస్తున్నవారు పరోక్షంగా కమ్యూనిస్టులకు సహాయపడుతున్నారని చెప్పాడు.

బ్యాంకుల రుణ విధానాన్ని పునర్వ్యవస్థీకరించాలని అయన తెలిపాడు.

ప్రధానికి శ్రీ వీరేంద్ర పాటిల్ విజ్ఞప్తి

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ బ్యాంకుల జాతీయకరణను అభినందిస్తూ, ఇంకకుముందు గ్రామీణవిద్యుద్దీకరణ, ఇరిగేషన్, లఘుపరిశ్రమల లాంటి విషయాలకు ఆర్థిక సహాయం చేస్తానని షెడ్యూల్ బ్యాంకులు చేసిన వాగ్దానాలను గౌరవించాలని ప్రధానికి రాసిన లేఖలో కోరాడు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కొత్త రుణ విధానాన్ని రూపొందించాలి అనిఅన్నారు.

బ్యాంకులు జాతీయం కాకముందు బ్యాంకులలో రాష్ట్రాలు జరిపిన చర్చల ప్రాతిపదికపై రాష్ట్ర అభివృద్ధిపథకాలకు రు. 150 కోట్లు యివ్వాలని అయన విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీలో మైసూరు భవన్‌లో మైసూరుకు చెందిన పార్లమెంటు సభ్యుల సమావేశంలో నేటి ఉదయం ఆయన ప్రసంగించాడు.

భారత దేశంపట్ల పాక్ విధానం

ఎలాంటి మార్పులేదని శ్రీ దినేష్ సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 11

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి పాక్ ప్రసిడెంటు శ్రీ యాహ్యాఖాన్ ఇటీవల పంపిన సందేశాన్ని బట్టియూహిస్తే భారతదేశం పట్ల పాక్ విధానంలో ఎలాంటి మార్పు వచ్చినట్లు కోడవంలేదని విదేశాంగ శాఖ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడు తెలియజేశారు.

విదేశాంగశాఖకు చెందిన పార్లమెంటరీ సంప్రదింపుల కమిటీ సమ్యుసుద్దేశించి మాట్లాడుతూ శ్రీ సింగ్ పై విషయాన్ని తెలియజేశాడు.

పాకిస్తాన్‌తో సత్సంప్రదాయాలను ఏర్పరచుకొనే నిమిత్తం భారతదేశం తీసుకున్న దర్యాప్తు గురించి ఆయన వివరించినట్లు తెలుస్తున్నది.

ఢిల్లీకు అనువైనవాతావరణం ఏర్పడాలంటే కాశ్మీర్ సమస్య మొదట పరిష్కారం కావాలని ప్రసిడెంట్ యహ్యాఖాన్ తనలేఖలో స్పష్టంగా కోరారని చెప్పాడు.

జాతీయంచేయబడిన బ్యాంకుల డిపాజిట్లకు ప్రభుత్వరక్షణ

న్యూఢిల్లీ, ఆగస్టు 11

జాతీయం చేయబడిన 14 బ్యాంకులలోని డిపాజిటర్లకు ప్రభుత్వ రక్షణ ఏర్పాటు చెయ్యబడినదృష్ట్యా అవి సురక్షితంగా వున్నాయని ఆ బ్యాంకులడిపాజిటర్లకు ఒక కరపత్రంలో ప్రభుత్వంహామీ యిచ్చింది.

నేడు విడుదల చెయ్యబడిన ఆ కరపత్రంలో, బ్యాంకుల జాతీయకరణ దృష్ట్యా తలెత్తిన వివిధ ప్రశ్నలకు సమాధానాలు యివ్వబడ్డాయి.

జాతీయం చెయ్యబడిన బ్యాంకుల ప్రత్యేక ఉనికి కొంతకాలం పాటు మామూలుగానే కొనసాగుతుంది. ఆ బ్యాంకులమధ్య ఆరోగ్యకరమైన పోటీ కొనసాగేందుకు యీ పద్ధతి వినియోగపడుతుంది. నిపుణులు పరిశీలన జరిపించేవరకు దిగుమతి నిర్మాణయుతమైన మార్పులుజరుగుతాయని తెలియచేయబడింది.

సామాజిక అజమాయిషీ కంటె జాతీయకరణ అభివృద్ధికరమైనదనీ, అభివృద్ధికరమైన రుణ విధానాన్ని త్వరగా అమలు జరిపేందుకు అవకాశం కలగజేస్తుందనీ తెలిపింది. చివరికి ప్రభుత్వ యాజమాన్యం, బ్యాంకుల రుణ విధానంపై పారిశ్రామిక సంస్థల పెత్తనానికి స్వస్తి చెప్పబడుతుంది.

ఆర్థిక వ్యవస్థలోని ప్రధాన రంగాల అభివృద్ధికి నిధులు లభ్యమయ్యేట్లు ప్రభుత్వం తర్వ తీసుకోడానికి వీలుగా చెయ్యడమే బ్యాంకుల జాతీయకరణ లక్ష్యమని ఆ కరపత్రంలో తెలియజేసబడింది.

ఆర్థిక మంత్రిత్వశాఖలో బ్యాంకింగ్ శాఖ

ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి అజమాయిషీక్రింద కొత్తగా బ్యాంకింగ్‌శాఖ నెలకొల్ప బడుతుంది. జాతీయం చేయబడిన 14 బ్యాంకుల వ్యవహారాలు ఈ శాఖ నిర్వహిస్తుంది.

ఆశాఖ నిర్వహించాల్సిన కర్తవ్యాలు నిర్వహించవలసిన పాత్రకు సంబంధించిన వివరాలు తయారుచెయ్యబడుతున్నాయి.

ఈ బ్యాంకుల నిర్వహణకు ప్రత్యేక కేంద్ర సంస్థను నెలకొల్పే ఉద్దేశం లేదని గతవారం పార్లమెంటులో ప్రధాని ప్రకటించారు

ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా బ్యాంకుల నిర్మాణ పద్ధతిపై బ్యాంకింగ్ కమిషన్ సిఫార్సులు చేసేంతవరకు. యథాప్రకారంగానే బ్యాంకులవ్యవహారాలు కొనసాగుతాయి.

14 బ్యాంకుల పూర్తి బాధ్యత ప్రభుత్వయజమాన్యం క్రిందికి వచ్చినదీ దృష్ట్యా రిజర్వు బ్యాంక్ గవర్నరు ఆ బ్యాంకుల సంరక్షకుల సమావేశాన్ని బొంబాయిలో ఆగస్టు 14 న ఏర్పాటు చేశారు.

8 లక్షల ఎకరాలలో అధికోత్పత్తినిచ్చే వరి

ఏలూరు, ఆగస్టు 11

ప్రస్తుత సంవత్సరంలో రాష్ట్రంలో 8 లక్షల ఎకరాలలో అధికోత్పత్తి నిచ్చే వరినాటడం చేయటం జరుగుతుంది

ఈవిషయాన్ని వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ టి. వి రెడ్డి శుక్రవారం నాడు ఇక్కడ జరిగిన పత్రికాగోష్ఠిలో తెలియజేశారు. ఒకటిన్నర లక్షల యకరాలలో సంకర జాతి జొన్న, మరో ఒకటిన్నర లక్షల యకరాలలో సంకరజాతి నజ్జ, లక్ష యకరాలలో సంకర జాతి మొక్కజొన్న, 50 వేల యకరాలలో గోధుమ చేయటం జరుగుతుందని శ్రీ రెడ్డి అన్నారు.

స్థానికంగా ఉపయోగించే మామూలు వరి రకాలకన్న ఐ. ఆర్-8 రకం వరి 2 శాతం మేరకు బలవర్థకమైనదని అన్నారు. మిల్లు ఆడించితే 8 శాతం మేరకు ఎక్కువగా బియ్యం లభిస్తాయని తెలియచేశారు.

వ్యవసాయంలో నూతన విధానాల గురించి వ్యవసాయ దారులకు శిక్షణ యిచ్చే కార్యక్రమం కూడ ప్రారంభ మవుతుంది. శిక్షణ కార్యక్రమాల కేంద్రాలుగా ఎన్నిక గోదావరి జిల్లాలోని గోన్నపాలెం, విశాఖ జిల్లాలోని కాళహస్తి, హైద్రాబాద్ దగ్గరలోవున్న రాజేంద్రనగర్‌లను ఎన్నిక చేయటం జరిగిందని అన్నారు.

10 వేలమంది ఇజ్రాయిల్ ఇంజనీర్ల సమ్మె

బెర్ అవీవ్, ఆగస్టు 11

దాదాపు 10 000 మంది ఇజ్రాయిల్ ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు యీ రోజు నుండి సమ్మె ప్రారంభించటంతో రేడియో, టెలిగ్రాఫ్, విమానాశ్రయ కమ్యూనికేషన్లు సరి పూర్తిగా స్థంభించి పోయింది.

సమ్మె మూడురోజులపాటు కొనసాగుతుంది. సమ్మె నివారణకై ఇజ్రాయిల్ కార్మికశాఖామంత్రి యూసఫ్‌ఆల్‌యోగి చేసిన ప్రయత్నాలు విఫలమవటంతో సమ్మె ప్రారంభమయింది. ఇంజనీర్ల సాంకేతిక నిపుణుల పనికి సంబంధించి ప్రవేశపెట్టిన కొత్త నిబంధనలకు వ్యతిరేకంగా ఈ సమ్మె జరిగింది.

సమ్మెవలన ప్రభుత్వ అధ్వర్యాన్నగల రేడియో, టెలివిజన్‌లద్వారా వార్తా ప్రసారాలు మాత్రము కొనసాగుతున్నాయి అంతర్జాతీయ విమానాశ్రయాలతో కమ్యూనికేషన్లు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రెస్, చిత్రపత వార్తలు మినహా టెలిగ్రాఫ్ లైన్ల ద్వారా యితర సమాచారాలు అందచేయటం లేదు. టెలిఫోన్ కమ్యూనికేషన్లుహడ దెబ్బ తినవచ్చునని తెలుస్తున్నది

5 వ ఆర్థిక కమిషన్ సిఫారసుల సమీక్ష

డాక్టర్ గాడ్గిల్ తదితర సీనియర్ అధికారులతో ప్రధాని సమావేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 11

ఐదవ ఆర్థిక కమిషన్ సిఫారసులను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ గాడ్గిల్‌తో కలిసి సమీక్షించారు.

ఈ సందర్భంగా జరిగిన 75 నిమిషాల సమావేశంలో ఆర్థిక మంత్రిత్వశాఖ సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు.

ప్రణాళిక సంఘం నివేదిక దానిపై ప్రభుత్వ వివరణను ఎచ్చేవారం పార్లమెంటుకు సమర్పిస్తాం.

1965 లో నాల్గవ ఆర్థికకమిషన్ తయారు చేసిన పథకంలో పెద్దమార్పులు లేకుండానే ఐదవ ఆర్థిక కమిషన్ సిఫారసులు వున్నాయని భావించబడుతోంది

నేటి సమావేశంలో రాష్ట్రాలకు కేంద్రం పన్నులనుండి వాటా, గ్రాంటుల పరిస్థితిని కమిషన్ సిఫారసుల ప్రాతిపదికపై పరిశీలించాడు.

కేంద్రం రాష్ట్రాలు నాల్గవ ప్రణాళికలో ప్రణాళికేతర అవసరాలను సమీకరించుకునే అంశాలపై కమిషన్ చేసిన సిఫారసులను కూడా సమావేశం స్థూలంగా పరిశీలించినట్లు తెలియవచ్చింది.

ఆర్థిక కమిషన్ సిఫారసులను ఆమోదించిన పక్షంలో వివిధ రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులు ఏ మేరకు మెరుగుపడుతాయో తెలియరాలేదు కమిషన్ సిఫారసులపై కేంద్రం నివేదిక ప్రచురించిన అనంతరం రాష్ట్రప్రభుత్వాలు వానిని పరిశీలించి తమ అభిప్రాయాలు తెలియజేస్తాయి.

ట్రేడ్‌యూనియన్ నాయకుల సంతృప్తి

జూట్ పరిశ్రమలో సమ్మె విరమణ ఒప్పందంపై

కలకత్తా, ఆగస్టు 11

జూట్ పరిశ్రమలో సమ్మె విజయవంతంగా ముగిసినందున ట్రేడ్ యూనియన్ నాయకులు తమ పూర్తి సంతృప్తిని ప్రకటించారు. శ్రామికవర్గంపై దీని ప్రభావం వుంటుందని, ఈ సమ్మె "ప్రత్యేకమైనదని" ట్రేడ్‌యూనియన్ నాయకులు పేర్కొన్నారు.

జూట్ సమ్మె దేశంలోని ట్రేడ్ యూనియన్ ఉద్యమం దారిత్రాత్మకమైన మలుపు తిరిగేందుకు సహాయపడుతుందని పార్లమెంటు సభ్యులు శ్రీ నిరేన్‌ఘోష్ అన్నారు. శతాబ్ది కాలంనుండి వున్న సమస్యలపై పాక్షికంగా ఒప్పందం కుదిరిందని అన్నారు.

ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో యిది బ్రహ్మాండమైనవిజయమని శ్రీ జతిన్‌చక్రవర్తి శ్రీ కాళీ ముఖర్జీలు అన్నారు. బహుశః కాపాడుకోవాలని వారు పేర్కొన్నారు.

ఇండియన్ జూట్ మిల్లు అసోసియేషన్ సభ్యులు మాత్రం సమ్మె విరమణపై ఎటువంటి వ్యాఖ్యానం చేయలేదు దేశ సాంఘిక ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా త్వరగా పరిష్కారం అందుకోవటం మినహా మరోక మార్గం లేదని బర్న్‌అండ్ కంపెనీకి చెందిన శ్రీ యస్. కె ఘోష్ అన్నారు. ఒప్పందం వలన పరిశ్రమ అదనంగా మరో రు.9 కోట్లు భరించవలసి వస్తుందని ఆసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఆర్. పి గోయంకా అన్నారు. పరిశ్రమపై యిది అదనపు భారమని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో పరిశ్రమ చాలా ఉదారంగా కార్మికులకు సాధ్యమయినంత ఎక్కువ సహాయం చేసిందని అన్నారు.

ఆటో, రిక్షా డ్రైవర్ల యూనియన్ సర్వసభ్య సమావేశం

హైద్రాబాద్, ఆగస్టు 11

ఆటో-రిక్షా డ్రైవర్ల యూనియన్ సర్వసభ్య సమావేశం నిన్న హుమాయిన్‌నగర్‌లో ఎ. పి. టి. యు. సి. కార్యాలయంలో జరిగింది. సమావేశానికి డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు శ్రీ పి. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఎ.ఐ.టి.యు.సి. ఉపాధ్యక్షులు శ్రీమక్దుం మొహియుద్దీన్ సమావేశంలో ప్రసంగిస్తూ భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చి 22 సంవత్సరాలైనా దేశంలో 75 శాతంమంది మాత్రమే సంపద పోగుచేసుకొని అత్యంత ధనవంతులయ్యారని, వీరివారి పరిస్థితి రోజు రోజుకు దిగజారిపోతున్నదని పేర్కొన్నారు.

దేశంలోని బడాపెట్టుబడిదారీ ప్రతినిధులంతా ప్రభుత్వంలోనూ, కాంగ్రెసులోనుఉన్నత స్థానమాక్రమించారని. దేశానికి పెద్ద విపత్తు తెచ్చి పెడుతున్నారని పేర్కొన్నారు.

ఆటో, రిక్షా, పంజాగుట్ట, నాంపల్లి, పికిం, హైద్రాబాద్ ఆటో-రిక్షా స్టాండుల ప్రతినిధులు కూడా సమావేశంలో మాట్లాడారు. యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ ఇ. జీ. నిర్మిక్ ప్రసంగించారు.

దేశంలో 14 బడా బ్యాంకుల్ని జాతీయం చేసినందుకు ప్రధాని హర్షిస్తూ ఒక తీర్మానం ఆమోదించారు.

కమర్షియల్ బ్యాంకు, యువజనులకు భవిష్యత్తులో పరిష్కారం జరగకపోతే ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకోవాలని యూనియన్ నిర్ణయించింది.

దెందుకూరు పాసింజర్ హాల్ట్

ఉపముఖ్యమంత్రిచే ఈ నెల 13 న ప్రారంభోత్సవం

హైదరాబాద్, ఆగస్టు 11

దక్షిణ మధ్య రైల్వేలోని దోర్నకల్ విజయవాడ సెక్షన్‌లో చుండి-తోండంగి గోనవరం స్టేషన్ల మధ్య దెందుకూరు పాసింజరు హాల్టుకు ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ఈనెల 13న ప్రారంభోత్సవం చేస్తారు.

పై కారీకు నుండి సికింద్రాబాద్ విజయవాడ పాసింజరు బండ్లు రెండు అక్కడ ఆగుతాయి.

కన్నపిల్లల్ని సజీవదహనం చేసిన ఘాతకుడు

అల్లాహాబాద్, ఆగస్టు 11

పెళ్ళాంతో పోట్లాడి ఇద్దరు పిల్లల్ని సజీవదహనంచేసి, భార్యకు కూడా నిప్పు అంటించే ఘాతుకానికి అలహాబాద్ సమీపంలోని గ్రామంలో ఒకడు తలపడ్డాడు.

భార్యపిల్లలు నిద్రపోతుండగా వారిమీద కిరోసిన్ బట్టి విన్పు అంటించి, ఇంటి తలుపుకు బయట గొళ్ళెం పెట్టాడు. అయితే అది చూచిన పొరిగింటి వారు భార్యను ఇతికష్టంమీద రక్షించారు. మరదలుతో అక్రమసంబంధం పెట్టుకొని ఈ దురంతానికి అతను పాల్పడ్డాడని తెలుస్తోంది.

రైల్వే ఛార్జీలను పెంచే ప్రతిపాదన ఏదీలేదు

శ్రీ పరిమళఘోష్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11

రైల్వేలలో ప్రయాణీకుల ఛార్జీలను, సరుకుల రవాణా ఛార్జీలను పెంచాలనే ప్రతిపాదన ప్రస్తుతం ఏదీలేదని రైల్వేశాఖ స్టేట్ మంత్రి శ్రీ పరిమళ ఘోష్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

శ్రీ యం. పి. భార్గవ ప్రశ్నకు సమాధానమిస్తూ సరుకుల రవాణా ఛార్జీలను, ప్రయాణీకుల ఛార్జీలను అప్పుడప్పుడు పునఃపరిశీలించటం మామూలుగా జరిగే కార్యక్రమమని తెలియజేశారు.

మత్స్య పరిశ్రమ అభివృద్ధికి కేరళలో బృహత్ ప్రణాళిక

తిరువనంతపురం, ఆగస్టు 12

మత్స్య పరిశ్రమ అభివృద్ధికి కేరళ ప్రభుత్వం రు. 305.9 కోట్లతో రూపొందించిన బృహత్ ప్రణాళిక పూర్తి అయిన పక్షంలో సాలీనా 16 లక్షల టన్నుల చేపలు పట్టేందుకు సౌకర్యాలు ఏర్పడుతాయి.

ప్రస్తుతం సాలీనా 8½ లక్షల టన్నుల చేపలు మాత్రమే పట్టగలుగుతున్నారు.

చేపలు పట్టే సౌకర్యాలు పెంపొందటం వల్ల సాలీనా లభ్యమయ్యే చేపల విలువ రు.75 కోట్లనుండి రు. 40 కోట్లవరకు పెరుగుతుంది విదేశీ మారకం సంపాదన రు. 20 కోట్లనుండి రు. 170 కోట్లకు పెరుగుతుంది.

ఈ విషయాన్ని నేడు రాష్ట్ర శాసనసభలో మత్స్యపరిశ్రమ శాఖామంత్రిచెప్పారు.

ఈ బృహత్ ప్రణాళిక పరిశోధన విభాగం, యాంత్రిక పడవలు నిర్మించే ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తారు.

తొమ్మిదిమంది అధికారుల సస్పెన్షన్

అక్రమంగా ప్రవర్తించినందుకు రాష్ట్ర మత్స్య పరిశ్రమ కార్పొరేషన్‌కు చెందిన తొమ్మిదిమంది అధికారులను సస్పెండు చేసినట్లు నుంచి తెలిపారు.

1967-68 లో మత్స్య పరిశ్రమకు నష్టంతో నడిచిందనీ 1968-69 నివేదిక యింకా అందలేదనీ నష్టం రాకుండా దర్యాప్తు తీసుకున్నామన్నారు.

'కేంద్ర పాలిత ప్రాంతాల ప్రతిపత్తి మార్పుకు నిరాకరణ'

లోక్‌సభలో హోంమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 12

ప్రస్తుతమున్న కేంద్రపాలిత ప్రాంతాలన్నింటినీ రాష్ట్రాలుగా రూపొందించే ప్రతిపాదన ఏదీప్రభుత్వంముందులేదని నేటి లోక్‌సభలో హోంశాఖామంత్రి శ్రీ పి. గోవిందమీనన్ ప్రకటించాడు.

పలు ప్రశ్నలకు అయన సమాధానమిస్తూ కొన్ని కేంద్రపాలిత ప్రాంతాలు చాల చిన్న చిన్న ప్రాంతాలుగా ఉన్నందున అది సాధ్యం కాదని, ఆ ప్రాంతాలను రాష్ట్రాలుగామార్చడం ప్రభుత్వ విధానం కాదని చెప్పారు.

విజయవాస-త్రిదివాన* రాజమండ్రి-అనురా*

నవమోహిని ఆర్ట్స్ వారి అజరామరమైన సమర్పణ-అంతం కాని ప్రేమకథా చిత్రం

దోమ్మరి

రచన: రంగి

పాటలు: దాశరథి, సి. నారాయణరెడ్డి

సంగీతం: టి. చలపతిరావు

$5\frac{3}{4}$ శాతం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి రుణం, 1981

జారీ విలువ : రూ. 99-50 శాతం

1969 సెప్టెంబరు మొదటితేదీన రుణసేకరణ ప్రారంభమౌతుంది

సుమారుగా రూ. 14.5 కోట్లు వసూలు కాగానే నోటీసు లేకుండానే రుణ సేకరణను నిలిపివేస్తారు. ఎట్టిపరిస్థితిలోనూ 1969 సెప్టెంబరు 6 వ తేదీన పనివేళల ముగింపు సమయాన్ని మించి రుణ సేకరణ జరగదు.

దిగువ పేర్కొన్న కార్యాలయాలలో రుణ సేకరణకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తారు :

(ఎ) బెంగుళూరు, బొంబాయి (ఫోర్ట్ మరియు బైకుల్లా), కలకత్తా, హైద్రాబాదు, కాన్పూరు, మద్రాసు, నాగపూర్, కొత్త ఢిల్లీ, పాట్నాలలోని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాలు.

(బి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ట్రెజరీపనులను నిర్వహిస్తున్న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైద్రాబాదు, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ మైసూరు బ్రాంచీలు.

(సి) జైపూరులోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ బికనీరు మరియు జైపూరు బ్రాంచి.

(డి) పైన 'బి' అంశంలో తెలిపిన బ్రాంచీలు లేని ప్రదేశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలు.

(ఇ) పైన 'బి', 'డి' అంశాలలో తెలిపిన బ్రాంచీలు లేని ప్రదేశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వ ట్రెజరీలు, సబ్‌ట్రెజరీలు.

పైన పేర్కొన్న కార్యాలయాలలో గానీ, బ్రాంచీలలో గానీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎక్కడైనా ట్రెజరీ లేక సబ్‌ట్రెజరీలలోగానీ పూర్తివివరాలుపొందవచ్చు.

పాలసీ పోయినది

జీవిత బీమా కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(1956 జీవిత బీమా కార్పొరేషన్ అక్రమించిన స్థాపితము)

డివిజనల్ ఆఫీసు - మచిలీపట్టణం.

శ్రీ నెమలికంటి ఇన్సూరెన్స్ జీవితముపై యల్. ఐ. సి. ఆఫ్ ఇండియా జారీచేసిన నెం. S 12936918 గల పాలసీ పోయిన కారణమున యీ తేదీనుండి ఒక నెలలోపుగా ఎట్టి అత్యవసరంముల మావద్ద దాఖలుకానిచో దూపి కేటు పాలసీ జారీ చేయబడునని యీ నోటీసు యివ్వడమైనది

(సం.) ఎమ్. రామారావు.

డివిజనల్ మేనేజరు,

మచిలీపట్టణం. 8-8-69

తెలుగు ఆయింట్‌మెంట్

బి-టెక్స్

తానుర, దురద, మరుపులకు

బి-టెక్స్ బొంబాయి-2

LENIN : SELECTED WORKS

Three Volumes in Malayalam

To mark the birth centenary of Lenin which falls on April 22, 1970 Prabhath Book House has planned a Malayalam translation of the Selected Works of Lenin in Three Volumes (3,400 pages).

An advisory Board and an Editorial Board consisting of leading literary personalities and well-known Marxists and writers of kerala have been constituted to help in this venture

The Three-Volume cattico-bound publication will be ready for sale by April 22, 1970 at Rs. 60/- per set With a view to making available the Selected Works at competitive price Prabhath has announced a liberal pre-publication sales scheme. For just half the price (Rs. 30/-) the three volumes will be available to those who join the pre publication scheme by remitting Rs. 30/- latest by August 10, 1969. There is an instalment scheme as well By remitting Rs. 40/- in eight equal monthly instalments beginning from August 10, 1969 you can possess these three volumes on the publication date of April 22, 1970

For further details Please Contact :

Prabhath Book House,

Main Road, TRIVANDRUM.

Branches at :

Quilon, Alleppey, Ernakulam, Eloor, Kozhikode and Cannanore

ADMARK

ఆగస్టు 14 విడుదల!

శ్రీ విజయభట్ ప్రొడక్షన్స్ వారి

భతేకంగడు

నిర్మాత: ఎన్. ఎన్. భట్ దర్శకత్వం: తాతినేని రామారావు

మారుతీ సినిమా	— విజయవాడ	గజలక్ష్మి	— పాలకొల్లు
పూర్ణాథియేటరు	— విశాఖపట్నం	శ్యాంప్రసాద్	— ఒంగోలు
సీతారామా టాకీస్	— శ్రీకాకుళం	శ్రీ రామా (ఎ సి.)	— నెల్లూరు
శ్రీరామా టాకీసు	— విజయనగరం	రామరాజ్	— తిరుపతి
లక్ష్మీటాకీసు	— కాకినాడ	ప్రభాత్	— చిత్తూరు
వీరభద్రాపిక్చర్ ప్యాలెస్	— రాజమండ్రి	రౌనక్ పిక్చర్ ప్యాలెస్	— కడప
శ్రీనివాస	— అమలాపురం	నీలమ్	— అనంతపూర్
వెంకటేశ్వర	— ఏలూరు	నవరంగ్	— కర్నూలు
స్వామిజిటాకీస్	—